


నిర్భయమైన వార్తల నివేదికం

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మంగళవారం 20-05-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 47 రూ॥ 6.00




# “జీవన్‌రెడ్డి” ఇదేం “బుద్ధి”!?




“జీవన్ రెడ్డి” కాంగ్రెస్ “జీవనాడి కాదు”.

## ఆదినుంచి ఇదే వైఖరి...“జీవన్‌రెడ్డి” రాజకీయ కుసంస్కారి!

- పదేళ్ల తర్వాత పార్టీని అధికారంలోకి తెచ్చిన “పొంగులేటి” మీదనా నీ విరుపు
- 42 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల గెలుపులో “పొంగులేటి” హస్తం.



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888

- “జీవన్ రెడ్డి” రాజకీయం కాంగ్రెస్ లో పుట్టింది కాదు
- దిక్కు లేక కాంగ్రెస్లో చేరింది నిజం కాదా “జీవన్ రెడ్డి”!
- కనీసం “మంత్రి”ని గౌరవించే సంస్కారం లేదా!
- అవకాశామిచ్చిన ఎన్టీఆర్‌ను కాదని నాదెండ్ల తో చేతులు కలపలేదా!
- పట్టుమని ఇద్దరు ఎమ్మెల్యేలనైనా ఒంటి చేత్తో గెలిపించావా!

- జనం మేలు ఇప్పుడు గుర్తుకొచ్చిందా?
- మంత్రిగా వున్నంత కాలం జనంలో వున్నావా!
- పదవి లేకుండా రాజకీయం చేయలేవా!
- కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడలేవా!
- ఎల్లకాలం పదవుల కోసం పాకులాటేనా!
- అసహనం ఎల్లప్పుడూ అలవాటేనా!
- మంత్రి పదవి కోసం అప్పుడే అర్రులు చాచలేదా!
- అప్పుడు కాంగ్రెస్ అవకాశమిచ్చి అక్కున చేర్చుకోలేదా!
- అప్పటి నాయకులను కాదని కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వలేదా!
- కాంగ్రెస్ కష్టకాలంలో వున్నప్పుడు గెలిచావా?
- కాంగ్రెస్ గాలిలో గెలవడం తప్ప ఎదురీతలో ఎమ్మెల్యే అయ్యావా!
- నీ గెలుపు కోసం అప్పటి పెద్ద నాయకుల మీద ఆధారపడలేదా!
- హస్తం పేరుతో రాజకీయం తప్ప త్యాగం లేనిది జీవన్ రెడ్డి వ్యవహారం.

**హైదరాబాద్,నేటిధాత్రి:**

మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టి. జీవన్‌రెడ్డికి అసహనం తన్నుకొస్తోంది. కోపం కట్టలు తెంచుకుంటోంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులను చూస్తేనే ఆయనకు చిర్రెత్తుకొస్తోంది. పైగా ప్రభుత్వంలో కీలక భూమిక పోషిస్తున్న నాయకులను చూసినా, ఆఖరుకు మంత్రులను చూసినా ఆయన సహనం కోల్పోతున్నారు. ఏం మాట్లాడుతున్నారో కూడా అర్ధం కాకుండా ప్రవర్తిస్తున్నారు. మంత్రులకు ఇవ్వాల్సిన కనీస గౌరవం ఇవ్వడం లేదు. ఆ నాయకులు ఇస్తున్న గౌరవం కూడా పుచ్చుకునేందుకు సిద్దంగా లేడు. కారణం తనకు పదవి లేకపోవడం. ప్రజాస్వామ్యంలో ఏ నాయకుడికైనా పదవి అనేది ప్రజలు ఇచ్చేది. దాన్ని దూరం చేసుకున్న తర్వాత పొందడం ఎంతో కష్టం. ఎందుకంటే నిజంగానే టి. జీవన్‌రెడ్డి ప్రజా నాయకుడైతే, ప్రజల మేలు కోరుకునే నాయకుడైతే, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో వుండే నాయకుడే అయితే ఆయనకు ఓటమి దరి చేరి వుండేదికాదు. జీవన్‌రెడ్డికి గెలవడం కొత్త కాదు. ఓడిపోవడం కూడా కొత్త కాదు. కాని గతంలో పదవులు వచ్చేవి. కాని తెలంగాణ రాక ముందు కాంగ్రెస్ వేరు. ఇప్పుడు కాంగ్రెస్ వేరు. అప్పుడు ఉమ్మడి పాలకులకు సద్దులు మోస్తే పదవులు వచ్చేవి. ఇప్పుడు ప్రజలకు సేవ చేస్తే పదవులు వస్తున్నాయి. ఈ విషయం ఇంకా జీవన్‌రెడ్డి గమనించినట్లు లేరు. అందుకే తనకు పదవులు కావాలనగానే ఒళ్లో వాలిపోతాయనుకుంటున్నారు. ఇక్కడ ఒక విషయం స్పష్టంగా చర్చించుకోవాలి. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జగిత్యాల పర్యటనకు వచ్చారు. సీనియర్ నాయకుడిగా జీవన్‌రెడ్డిని కాదనేవారు లేరు. ఆయన అధికారిక కార్యక్రమంలో పాలు పంచుకుంటే వారించేవారు లేరు. అడ్డుకునేవారు అసలే లేరు. పైగా అభివృద్ది పనుల కోసం మంత్రి జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఎంతో హుందాగా ఆ కార్యక్రమంలో పాలు పంచుకోవడం జీవన్‌రెడ్డి బాధ్యత. జగిత్యాల అభివృద్ది ప్రణాళిక ఆయన కర్తవ్యం. అది మర్చిపోయి సొంత పార్టీ ప్రభుత్వాన్ని పది మందిలో పలుచన చేయడం ఆయన వయసుకు సరైంది కాదు. ఆయన హెూదాకు అసలే మంచిది కాదు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా జగిత్యాల నుంచి జీవన్‌రెడ్డి గెలిచారు. అందులో ఒకసారి మాత్రమే తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచారు. ఐదుసార్లు కాంగ్రెస్ నుంచి గెలిచారు. ఒకసారి ఎమ్మెల్సీ అయ్యారు. అది కూడా కాంగ్రెస్ పెట్టిన బిక్ష వల్లనే గెలుపొందారు. ఇది చాలదా? ఇంకా పదవులు కావాలా? అయినా ఎప్పుడూ నాకే పదవి కావాలి. ఎప్పుడూనేనే అదికారంలో వుండాలనుకోవడం తప్పు కాకపోవచ్చు. కాని ప్రజాస్వామ్యంలో మాత్రం ఒక్కరే ఎల్లకాలం పదవులు అనుభవించాలనుకోవడం కూడా ప్రజాస్వామ్య స్పూర్తికి విరుద్దం. గతంలో కూడా అనేక సార్లు జీవన్‌రెడ్డి ఓటటి పాలయ్యారు. కాని అప్పుడు పార్టీ ఆయనను పక్కన పెట్టలేదు. ఆయన గౌరవానికి భంగం కల్గించలేదు. గెలిచినా, ఓడినా ఆయనకు టిక్కెట్లు ఇస్తూనే వచ్చింది. పార్టీ ఆయనను గెలిపిస్తూనే వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నంత కాలం ఆయనకు మంత్రి పదవి కూడా అవకాశమిచ్చింది. గౌరవించింది. ఇంతకన్నా పార్టీ ఏం చేయాలి. పదేళ్లపాటు కాంగ్రెస్‌పార్టీ ప్రతిపక్షంలో వున్నది. తెలంగాణ వచ్చిన తర్వాత పదేళ్లపాటు అధికారానికి దూరమైంది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఎలా అదికారంలోకి వచ్చింది? ఎందుకు వచ్చింది? అనే సంగతి జీవన్‌రెడ్డికి తెలియందా? జగిత్యాల పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎంత గౌరవంగా పెద్దమనిషిగా జీవన్‌రెడ్డికి అభివాదం చేశారు. ఆలింగనం చేసుకోవాలనుకున్నారు. కాని దాన్ని తిరస్కరించడం అనేది జీవన్‌రెడ్డి తలబిరుసు తనమనే చెప్పాలి. ఆ సమయంలో ఆయన హావభావాలు ఎంతో భయంకరంగా వున్నాయి. అదే సమయంలో జీవన్‌రెడ్డి తన అనుచరల ముందు మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి విజ్ఞాపన పత్రమిచ్చారు. అది శ్రీనివాస్‌రెడ్డి తీసుకున్నారు. వెంటనే వెళ్లండి...మీ పనులు మీరు చూసుకోండి. మా పనులు మేం చేసుకుంటాం...ఇక మేరు ఏలుకోండి? అంటూ హేళన చేసినట్లుగా జీవన్‌రెడ్డి వ్యాఖ్యనించారు. జీవన్‌రెడ్డి వ్యాఖ్యల వల్ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి పోయేదేమీ లేదు. కాని జీవన్‌రెడ్డి తనకు తానుగా తన గౌరవాన్ని తనే తగ్గించుకున్నారు. తాను ఆవేశపరుడినని నిరూపించుకున్నారు. కాంగ్రెస్‌లో వుంటూ ప్రభుత్వ కార్యక్రమంలో పాలుపంచకోవాల్సిన జీవన్‌రెడ్డి, కార్యక్రమ విశిష్టతను దెబ్బతీసేలా వ్యవహరించడం పార్టీ వ్యతిరేకతగానే భావించాలి. అయినా ఆయన అక్కసు మంత్రి శ్రీనివాస్ రెడ్డి మీద చూపించాల్సిన అసవరం లేదు. ఎందుకంటే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిది, జీవన్‌రెడ్డిది ఒకే జిల్లా కాదు. టీ.జీవన్‌రెడ్డి రాజకీయాలతో పొంగులేటి ప్రభావితమైనదేమీ లేదు. పొంగులేటికి రాజకీయ అవకాశాలు ఇచ్చిన చరిత్ర జీవన్ రెడ్డికి లేదు. నిజంగా నికార్సైన కాంగ్రెస్ వాదే జీవన్‌రెడ్డి అనుకున్నప్పుడు పార్టీ అధిష్టానంతో మాట్లాడుకోవచ్చు. అంత అర్హత వుంటే పదవులు తెచ్చుకోవచ్చు. ఒక వేళ పార్టీ జాతీయ నాయకత్వం జీవన్‌రెడ్డికి పదవి ఇవ్వాలంటే, ప్రజా ప్రతినిధిని చేయాలనుకుంటే రాష్ట్ర నాయకులు ఎవరూ అడ్డుచెప్పరు. అంత సాహసం కూడా చేయరు. కాని ఆయన అక్కసంతా రాష్ట్ర నాయకుల మీదనే...ఇంతకీ కాంగ్రెస్ పార్టీ ఎందుకు అదికారంలోకి వచ్చిందన్న అక్కసుతో జీవన్‌రెడ్డి వున్నారా? అన్న అనుమానం కూడా కల్గుతోంది. పార్టీ అధికారంలోకి వస్తే తన ప్రాదాన్యత తగ్గిపోతుంది..ప్రతిపక్షంలో వుంటే తనకు గౌరవం లభిస్తుందని అనుకుంటున్నారా? అన్న ప్రశ్నలు కూడా తలెత్తే అవకాశాలులేకపోలేవు. ఎందుకంటే పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్ల అందరికంటే ముందుగా సంతోషపడాల్సింది జీవన్‌రెడ్డి. ఎందుకంటే ఆయన సీనియర్ నాయకుడు. తన పార్టీ అధికారంలోకి వస్తే చాలు. కాంగ్రెస్ పార్టీ అదికారంలో వుంటే చాలు అనుకోవాలి. కాని ఆయనకు ఆ సంతోషం లేదు. ఆ ఆనందం అసలే లేదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నా, లేకున్నా తనకు పదవి మాత్రం ముఖ్యమనుకునేలా జీవన్‌రెడ్డి వ్యవహార శైలి వుంది. తాను మాత్రమే కాంగ్రెస్ వాదినన్నట్లు ఆయన వ్యహరిస్తున్నారు. నిజానికి జీవన్‌రెడ్డి ఆది నుంచి కాంగ్రెస్ నాయకుడు కాదు. ఆయన ముందుగా తెలుగుదేశం పార్టీ నాయకుడు. రాజకీయ ఓనమాలు తెలుగుదేశంలో దిద్దుకున్నాడు. 1983లో తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచారు. ఎన్టీఆర్ తన మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. మొదటి సారి ఎమ్మెల్యే అయినా ఆయన రాజకీయ చంచలత్వం అప్పటి నుంచే చూపించడం మొదలు పెట్టారు. రాజకీయ అత్యాశను అప్పటి నుంచే ప్రదర్శించారు. జీవన్‌రెడ్డికి టికెట్ ఇచ్చి, గెలిపించిన ఎన్టీఆర్‌ను మర్చిపోయారు. నాదేండ్ల బాస్కర్‌రావు వర్గంలో చేరిపోయారు. మరో నెల రోజుల కోసం ఆశపడి మొత్తానికే తెలుగుదేశానికి దూరయ్యారు. నాదేండ్లను నమ్ముకొని, అత్యాశకు పోయి మొదటికే మోసం తెచ్చుకున్నాడు. తెలుగుదేశం నుంచి భహిష్కరించబడ్డాడు. నాదేండ్లతోపాటు కాంగ్రెస్‌లో చేరిపోయాడు. తర్వాత ఎన్నికల్లో ఓడిపోయాడు. తర్వాత కాంగ్రెస్ గెలిచినప్పుడల్లా గెలుస్తూవచ్చాడు. అంతే కాంగ్రెస్‌కు ఆయన వల్ల ఒరిగిందేమీ లేదు. పైగా జీవన్‌రెడ్డి పచ్చి సమైక్య వాది. తెలంగాణ వ్యతిరేకి. ఉమ్మడి పాలకుల చెప్పినట్లు ఆడిన మర బొమ్మ అని అనేక విమర్శలు ఎదుర్కొన్నారు. 2004 ఎన్నికల్లో కరీంనగర్ ఎంపిగా గెలిచిన కేసిఆర్‌కు రాజీనామాకు పరోక్షంగా జీవన్‌రెడ్డి కారకులయ్యారు. తెలంగాణ ఉద్యమ ప్రభావం కరీంనగర్‌లో లేదని నిరూపించేందుకు కేసిఆర్ మీద పోటీ చేశారు. ఆ సమయంలో కేసిఆర్ మీద పోటీ చేయడానికి ఇష్టపడలేదు. తెలంగాణ కోరిక ప్రజల్లో లేదని చెప్పడానికి ఎవరికీ మనసు రాలేదు. అందుకే ఆ ఎన్నికల్లో పోటీచేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. కాని అప్పటికే మంత్రిగా పనిచేస్తున్న జీవన్‌రెడ్డి నేను పోటీ చేస్తానని వచ్చారు. కేసిఆర్‌ను ఓడిస్తానని సవాలు చేసి, రంగంలోకి దిగారు. మంత్రి పదవికి రాజీనామా చేయకుండానే ఎంపిగా పోటీ చేశారు. ఓడిపోయారు. అయినా ఆయన తెలంగాణ వాది కాలేకపోయారు. తెలంగాణ కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు రాజీనామా చేస్తే జీవన్‌రెడ్డి రాజీనామా చేయడానికి ముందూ వెనుక ఆలోచించాడు. అయినా ఆ రాజీనామాకు కట్టుబడి లేకుండా వెంటనే రాజీనామాను వెనక్కి తీసుకున్నారు. ఇలాంటి పచ్చి అవకాశవాదిగా ముద్ర పడిన జీవన్‌రెడ్డి, తానేదో ఫక్తు కాంగ్రెస్ నాయకుడిగా చెప్పుకోవడం విడ్డూరం. గత ఎన్నికల్లో 42 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఒంటిచేత్తో గెలిపించి, పార్టీ అదికారంలోకి రావడానికి కృషి చేసిన పొంగులేటి మీద అక్కసు చూపించి, జీవన్‌రెడ్డే అబాసు పాలయ్యారు. తన పెద్దరికంలో గొప్పతనంలేదని, కుత్సిన గుణం వుందని మరోసారి నిరూపించుకున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




నిఖార్సయిన వార్తల నిజరూపం

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

మంగళవారం 20-05-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 47 రూ॥ 6.00








# నల్లమల్ల అభివృద్ధికి ప్రత్యేక కృషి




## నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ

## గిరిజనుల సంక్షేమానికి రూ. 12,600 కోట్లతో పనులు

- రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు
- ఇందిర సౌర గిరిజల వికాసం' పథకం ప్రారంభం
- నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సీఎం రేవంత్

**అమ్రాబాద్,నేటిధాత్రి:**
నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ. 12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు





నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చానని గుర్తు చేశారు. నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్న బియ్యం అందుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల కోసం రూ. 60వేల కోట్లు- ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. గతంలో వరి వేస్తే ఉరే అని ఆనాడు అన్నారు.. ఆ దొర మాత్రం వందల ఎకరాల్లో వరి వేసుకున్నారు.. మీరు వరి పండిస్తే బోనస్ ఇస్తామని మేము చెప్తున్నాం.. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎవరూ తినేవారు కాదు.. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నాం. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో మనమే నంబర్ వన్ అని కేంద్రం చెప్పింది.. శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నాం.. రాష్ట్ర ఆదాయంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే చెప్పింది.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం రూ. 60 వేల కోట్లు- ఖర్చు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారు.



సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటా. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటున్నా. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారు. ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయి. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తాం. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం అన్నారు. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ వచ్చింది. ఆమె గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేశారు. 50 ఏళ్ల తర్వాత ఇందిరాగాంధీ పేరు చెప్పుకొంటున్నాం. దేశానికి స్వేచ్ఛనిచ్చిందే కాంగ్రెస్. అందరికీ భూములు ఇచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది మా పార్టీ నినాదం. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ ఉంటుందని రేవంత్ అన్నారు. అనంతరం సతీమణితో సహా సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ సీఎం దంపతులు, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభాపతి గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

- గిరిజనుల జీవితల్లో వెలుగులు నింపేది
- వెయ్యికోట్లతో రాజీవ్ యువవికాస్ ప్రారంభం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క


**అమ్రాబాద్,నేటిధాత్రి:**
భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ- సీఎం ప్రసంగించారు. నల్లమల డిక్లరేషన్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. సంక్షేమం కోసం తెచ్చిన గొప్ప కార్యక్రమం ఇదని, అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం..ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు. రూ.వెయ్యి కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభి స్తున్నామని, జూన్ 2 న రాజీవ్ యువ వికాసం పత్రాలు కూడా ఇస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవాడిదే భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. నల్లమల డిక్లరేషన్‌ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు ఫలితాలు అందిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రారంభం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు.. దేశంలోనే గర్వించదగిన గొప్ప కార్యక్రమమని కొనియాడారు. గత ప్రభుత్వంలో గిరిజనులు పంట పండించుకోవడానికి వెళితే మహిళలని చూడకుండా చెట్టు-కు కట్టేసి కొట్టారని.. పురుషులపై పోలీసు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధి చెంద వద్దని, ఫలితాలు ప్రజలకు అందవద్దని నిత్యం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై ఒక మాట అన్న, కుట్ర చేసిన అది రాష్ట్ర ప్రజలపై కుట్రగానే భావిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. జూన్ 2న గిరిజన యువతకు రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం ద్వారా 1000 కోట్లు మంజూరు చేయబోతు న్నామని తీపి కబురు చెప్పారు. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టు-కొని కాపాడుకోండని పిలుపునిచ్చారు.. ఇందిరా జల వికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్ క్యాబినెట్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని నల్లమల్ల సాక్షిగా మాట ఇచ్చారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఓ ఉమ్మడి కుటుంబాన్ని, అద్భుతమైన సమాజాన్ని నిర్మించ బోతున్నామని తెలిపారు.

## ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ లేదు..

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట దంబాచారమని సెటైర్ వేశారు.

తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టుకున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడిక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బంధించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టుకున్న ఆవేశం తప్ప, కంటెంట్ లేదు, కాంటెస్ట్ లేదని అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదని విమర్శించారు. అలవాటైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడని అన్నారు. తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటున్నారని డబ్బా కొట్టుకున్నడని చెప్పారు.

అవును రేవంత్ రెడ్డి గారూ.. మీ అసమర్థ పాలనలో అమలు కాని హామీలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటున్నారు అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటున్నందుకు.. కల్లాల దగ్గర




సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు సెటైర్లు

పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టుకుంటున్నందుకు.. వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటున్నందుకు రైతులు.. మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు.. కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు.. మీరిస్తామన్న స్కూటీల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు.. పదే పదే గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. విద్యాభరోసా కింద ఇస్తామన్న 5 లక్షల కార్డు కోసం విద్యార్థులు.. ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటుతున్నారని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఇంకా పింఛన్లు పెంచుతలేవని అవ్వాతాతలు, దివ్యాంగులు, నిస్సహాయులు.. డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల కోసం ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు.. తమను ఎప్పుడు ప్రభుత్వంలో విలీనం చేస్తారా అని ఆర్టీసీ కార్మికులు నిత్యం నిన్నే తలుచుకుంటున్నరని తెలిపారు.

రేవంత్ రెడ్డి అతిశయోక్తులు ఎట్లా ఉంటాయంటే, అమాస నాడు పున్నమి వెన్నెల అనగలడని హరీశ్‌రావు సెటైర్ వేశారు. ఓవైపు నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటే, నిరుద్యోగులే నోటిఫికేషన్లు వద్దంటున్నారని తుపాకీ రాముని డైలాగులు పేలుస్తూ కామెడీ చేస్తున్నడని అన్నారు. దేశాలు తిరిగి తెచ్చామని ప్రచారం చేసుకుంటున్న పెట్టుబడుల వ్యవహారం ఎట్లుందంటే, సచ్చిపోయిన బర్రె పగిలి పోయిన కుండెడు పాలు ఇచ్చిందన్న చందంగా ఉందన్నారు. అసలు ఆరు గ్యారెంటీల ఊసెత్తడమే మానేసిండు. ఇంతకన్నా మోసం, దగా ఇంకేం ఉంటుందని మండిపడ్డారు. గుడ్డిలో మెల్ల అన్నట్లు రాష్ట్రం దివాలా, దివాలా అన్న పాట మాత్రం పాడలేదు. నెంబర్ వన్ రాష్ట్రం అని మాట మార్చిండు అన్నారు. రేవంత్ రెడ్డి రంగులు మార్చే తీరును చూసి నల్లమల అడవుల్లోని ఊసరవెల్లులు కూడా నివ్వెరపోతున్నాయని విమర్శించారు.

నిష్పక్షపాత వార్తల నిజదర్పణం
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం
# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

మంగళవారం 20-05-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 47 రూ॥ 6.00





# అస్సాం స్థానిక ఎన్నికల్లో ఎన్డీయే అప్రతిహత విజయం







- పెరిగిన ఎన్డీఏ ఓట్ల శాతం
- గ్రామీణ ప్రాంతాల్లోకి చొచ్చుకెళ్లిన బీజేపీ
- ప్రత్యక్ష పోటీలో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించిన బీజేపీ నేతలు
- ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మపై ప్రజల్లో సడలని విశ్వాసం
- సంస్థాగత లోపాలతో కునారిల్లుతున్న కాంగ్రెస్



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888

డెస్క్ ,నేటిధాత్రి:
అస్సాంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ నేతృత్వంలోని ఎన్డీఏకూటమి అప్రతిహత విజయాన్ని నమోదు చేసింది. దీంతో రాష్ట్రంలో తన రాజకీయ ఆధిపత్యాని కి తిరుగులేదని నిరూపించింది. రాష్ట్రంలోని మొత్తం 376 జిల్లాపరిషత్ స్థానాల్లో 301 గెలుచు కున్న ఎన్డీఏ కూటమి తన ఆధిపత్యాన్ని నిరూపించింది. వీటిల్లో కూటమికి 76శాతం ఓట్లు లభించడం విశేషం. ఈ అప్రతిహత విజయం ప్రజల్లో ఎన్డీఏ ప్రభుత్వ పాలనపై పెరిగిన విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. ఇక రాష్ట్రంలోని అంచలోక్ పంచాయతీ (ప్రాతినిధ్య పంచాయతీ ఎన్నికలు)ఎన్నిల్లో మొత్తం 2192 సీట్లలో 1445 సీట్లు సాధించి ఎన్డీఏ కూటమి తనకు తిరుగు లేదని నిరూపించింది. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో 66శాతం ఓట్లు సాధించడంతో తనకు గ్రామీణ ప్రాంతాల్లో కూడా తిరుగులేదన్న సత్యాన్ని వెల్లడించింది. 2018లో కూటమి సాధించిన ఓట్లకంటే ఇప్పుడు మరిన్ని ఓట్లు సంపాదించడం గమనార్హం. ఇదే సమయంలో గత ఎన్నికల్లో పోలయిన ఓట్లశాతంతో పోలిస్తే 25% వృద్ధి నమోదు చేయడం కూటమికి అస్సాంలో తిరుగులేద న్న సత్యం రుజువైంది. విచిత్రమేమంటే లోక్సభ ఎన్నికలు జరిగిన 2024 సంవత్సరానికి సరిగ్గా ఏడాది తర్వాత, 2026లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు ఈ ఎన్నికలు జరగ డం విశేషం. ఇక కాంగ్రెస్ పార్టీ జిల్లాపరిషత్ (జెడ్పీఎం)లో 72 స్థానాలు, అంచలోక్ పంచాయతీలో (ఏపీఎం)లో 481 స్థానాల్లో విజయం సాధించింది. అదేవిధంగా ఏఐయుడీఎఫ్ 8 జెడ్పీఎం స్థానాలను, ఏపీఎంలో 64 స్థానాలకు పరిమితమైంది. ఇక అఖిల్ గొగోయ్ నేతృత్వంలోని రాయ్జోర్ దళ్ మూడు జెడ్పీఎం మరియు 17 ఏపీఎం సీట్లను గెలుచుకుంది. అస్సాంలో పంచాయతీ ఎన్నికలు మే 2, 7 తేదీల్లో జరగ్గా 11వ తేదీన కౌంటింగ్ ప్రారంభమై 14వ తేదీన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. అస్సాంలో మొత్తం 14 మిలియన్లమంది ఓటర్లుండగా 74శా తం ఓటింగ్ నమోదైంది.

అస్సాం పంచాయతీ చట్టరా1994 ప్రకారం రాష్ట్రంలో మూడంచెల పంచాయతీ వ్యవస్థ ఏర్పడింది. అయితే 2023లో తీసుకొచ్చిన పంచాయతీరాజ్ సవరణ చట్టం అభ్యర్థులకు రాజకీయ గుర్తుల కేటాయింపునకు అనుమతించింది. అయితే గోవన్ పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థు లకు పార్టీ గుర్తులు కేటాయించలేదు. నిజానికి రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు 2023లోనే జరగాల్సి వుంది. శ్రీభూమి జిల్లాలో డీలిమిటేషన్ ప్రక్రియపై హైకోర్టు ఇచ్చిన తీర్పు, హయ్యర్ సెకండరీ పరీక్షలు ఫిబ్రవరి/మార్చిలో నిర్వహించాల్సి రావడంతో, ఈ ఎన్నికలను మే నెలలో నిర్వహించారు.

ఈ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ప్రధానంగా ఆసక్తి ప్రదర్శించిన నియోజకవర్గం జోర్హాట్. ఎందుకంటే 2024 లోక్సభ ఎన్నికల్లో జోర్హాట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం సాధించింది. హిందువులు అత్యధికంగా వుండే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు విపక్షాల్లో ఆశలు పెంచింది. ముఖ్యంగా పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక శాతం సీట్లు సాధించవచ్చునని కాంగ్రెస్ ఎంతో నమ్మకంతో వుంది. కానీ పార్టీ ఆశలను వమ్ము చేస్తూ కేవలం మూడు అంచలోక్ సీట్లు మాత్రమే గెలుచుకోగా, బీజేపీ ఏకంగా 73 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. గత లోక్సభ ఎన్నికల్లో సాధించిన విజయంతో గౌరవ్ గొగోయ్ (కాంగ్రెస్), అఖిల్ గొగోయ్ (రాజోరీదళ్), లూరింజ్యోతి గొగోయ్ (అస్సాం జాతీయ పరిషత్)లు ముగ్గురు ఏకమై ఈ సారి పంచాయతీ ఎ న్నికల్లో ప్రచారం నిర్వహించారు. విశేషమేంటంటే ఈ ముగ్గురిని పరిశీలకులు "ముగ్గురు గొగోయ్ల కూటమి" అంటూ వ్యవహరిస్తుంటారు. వీరిలో గౌరవ్ గొగోయ్ ప్రధాన స్రవంతికి చెందిన రాజకీయవేత్త కాగా, అఖిల్ గొగోయ్కి రైతు ఉద్యమాలు నిర్వహించినవాడిగా మంచి పేరుంది. ఇక లూరింజ్యోతి గొగోయ్ అస్సామీ మరియు అహెూం భాషోద్యమాలు నిర్వహించిన చరిత్ర వుంది. నిజానికి జోర్హాట్ నియోజకవర్గంలో బీజేపీకి మంచి పట్టుండేది. కానీ గత లోక్సభ ఎన్నికల్లో అస్సామీ, అహెూం హిందూ విద్యావంతుల్లో పెరిగిన వ్యతిరేకత బీజేపీ ఓటమికి కారణమైంది. అయితే ఈసారి పంచాయతీ ఎన్నికల్లో తిరిగి బీజేపీ పుంజుకోవడం విశేషం.

గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన అంత్యలోక్ పంచాయతీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఓట్లశాతం, సీట్ల సంఖ్య గణనీయంగా పెరగడం గమనార్హం. 2018లో 55శాతం ఓట్లు సాధించిన ఎన్డీఏ, ఇప్పుడు ఏకంగా 75శాతం ఓట్లు సాధించింది. ఇదే కాంగ్రెస్కు గతంలో 35% ఓటు షేర్ వుండగా ఇప్పుడది 18%కు కుంచించుకుపోయింది. ఎగువ ఆస్సాం ప్రాంతంలో కూడా బీజేపీ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. అయితే కేవలం ఎగువ అస్సాం మాత్రమే కాదు, మొత్తం అస్సాంలో కాంగ్రెస్తో ప్రత్యక్షంగా పోటీపడిన దాదాపు ప్రతిచోట బీజేపీ విజయం నమోదు చేసింది. అయితే బార్పేట, దరాంగ్, ధుబ్రి, హెూజాయ్ నియోజకవర్గాల్లో మైనారిటీల ఓటర్లు అధికం. ఇక్కడ కాంగ్రెస్ గెలుపు సాధించింది.

మొత్తంమీద చెప్పాలంటే ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఓరునోదయ్' నగదు బదిలీ పథకం, ప్రభుత్వానికి అనుకూల ఫలితాలనిచ్చిందనే చెప్పాలి. అదేవిధంగా రాష్ట్రంలో లక్ష ఉద్యోగాల కల్పన కోసం నిర్వహించిన డ్రైవ్ కూడా ప్రభుత్వం పట్ల సానుకూలతను పెంచింది. వీటితో పాటు కొన్ని సాంస్కృతిక అంశాలు కూడా అధికారంలో వున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి సానుకూల వాతావరణం ఏర్పడటానికి కారణమయ్యాయని చెప్పవచ్చు. ముఖ్యంగా 'ఝుమోయ్ బినందిని" పండుగను తోటపనుల్లో పాల్గనే స్థానిక ప్రజలు ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ పండుగ నిర్వహణలో ప్రభుత్వం పాల్గనడం ద్వారా స్థానిక ప్రజల్లో ఉత్సాహాన్ని నింపింది. అంతేకాదు ముఖ్య మంత్రి హిమంత్ బిశ్వ శర్మ అవినీతికి వ్యతిరేకంగా చేపడుతున్న చర్యలు ప్రజలను ఆకట్టుకుం టున్నాయి. ప్రస్తుతం జరిగిన ఈ ఎన్నికల్లో సాధించిన విజయం, అధికార ఎన్డీఏ కూటమిలో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ముఖ్యంగా 2026లో రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తం 104 స్థానాలున్న అసెంబ్లీలో మూడోసారి ముచ్చటగా అధికారంలోకి రావడానికి ఈ ఎన్నికలు మా ర్గం సుగమం చేశాయని కూటమి నేతల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో విపక్ష కాంగ్రెస్లో సంస్థాగత లోపాలు స్పష్టంగా కనిపించాయి. వీటిని సరిదిద్దుకొని సరైన నాయకుల నేతృత్వంలో పార్టీని మరింత సమర్థవంతంగా నడపకపోతే రాబోయే ఎన్నికల్లో గెలుపు మాట అట్లా వుంచి ఉనికి కూడా కష్టమయ్యే ప్రమాదం వుంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్ని స్కాన్ చేయ్యండి






# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 20-05-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 47 రూ॥ 6.00





# ఆపరేషన్ సింధూర్




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888




# లాభనష్టాలు

## ఉగ్రవాదం సమసిపోదు

- పాక్‌ను తాత్కాలికంగా దెబ్బకొట్టగలిగాం
- ఈసారి పాక్, చైనాలు మరింత జాగ్రత్తపడక మానవు
- భవిష్యత్తులో ఆధునిక ఆయుధాలు, సాంకేతికత యుద్ధ ఫలితాలను నిర్ణయించలేవు
- ఆపరేషన్ సింధూర్‌తో బలూచ్ ఉద్యమానికి ఊతం
- పాక్‌ను లంగదీయడానికి సింధూజలాలే బ్రహ్మాస్త్రం
- క్యాన్సర్‌లా తొలిచేస్తున్న అంతర్గత శత్రువులు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఏప్రిల్ 22న పహల్గామ్ దాడికి ప్రతీకారంగా మనదేశం పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలనుధ్వంసం చేయడమే కాకుండా సుమారు వందమంది ఉగ్రవాదులను హతమార్చింది. ఇదే సమ యంలో పాకిస్తాన్‌కు చెందిన 11 వైమానిక స్థావరాలను ధ్వంసం చేయడమే కాదు, దాని అణ్వస్త్ర ప్రాంతాలపై దాడిచేయగలమన్న సంకేతాన్ని స్పష్టంగా అందించింది. మరి ప్రపంచంలోనే అత్యంత ధూర్త దేశమైన పాకిస్తాన్‌కు ఈశిక్ష సరిపోతుందా? అనేది ప్రధాన ప్రశ్న. ఎందుకంటే విధించే శిక్ష ఎదుటివాడిలో భయం కలగడానికి లేదా ఇకముందు ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా వుండటానికి నిర్దేశించినదై వుంటుంది. కానీ ధూర్త దేశమైన పాకిస్తాన్ ఈ చర్యతో గుణపాఠం తెచ్చుకుంటుందని అనుకుంటే అంతకుమించిన అమాయకత్వం మరోటుండదు. ఆపరేషన్ సింధూర్ వల్ల పాకిస్తాన్ తాత్కాలికంగా దెబ్బతినుండవచ్చు, కానీ దాని బుద్ధి మార్చుకునేంతటి స్థాయిలో గాయం కలిగించలేదన్నది మాత్రం వాస్తవం. అటువంటప్పుడు ఈ ఆపరేషన్ వల్ల మనం సాధించిందేంటి? కలిగిన లాభనష్టాలేంటనే ప్రశలు సహజంగానే ఉదయిస్తాయి.

ఈ ఆపరేషన్ వల్ల అద్భుతమైన మన సాంకేతిక పరిజ్ఞానం, మన ఆయుధసంపత్తి పాటవం, త్రివిధ దళాల సమన్వయ సామర్థ్యం ప్రపంచానికి వెల్లడయ్యాయి. ఇది మనకు కలిగిన మొదటి ప్రయోజనం. పహల్గామ్ సంఘటనకు ప్రతీకారంగా భారత్ బహుశా బాలాకోట్ లేదా అంతకంటే కొంచెం ఎక్కువ స్థాయిలో ప్రతికారదాడులకు పాల్పడవచ్చునని పాకిస్తాన్ వ్యూహకర్తలు, సైన్యంఅంచనా వేసివుండవచ్చు. కానీ ఈ స్థాయిలో భారత్ దాడిచేస్తుందని వారు కల్లోకూడా ఊహించి వుండకపోవచ్చు. ఒకవేళ ఆవిధంగా అంచనావేసినట్లయితే పాకిస్తాన్ తప్పనిసరిగా తగిన జాగ్ర త్తలు తీసుకొని వుండేది. అందుకు చైనా దన్ను ఎలాగూ దానికి వుంది. ఈసారి మనం దాడులుతలపెడితే పాక్ స్పందన కచ్చితంగా భిన్నంగా మరింత సామర్థ్యంతో వుండితీరుతుంది. శత్రువు అజాగ్రత్తగా వున్నప్పుడు లేదా అంచనా సరిగ్గా వేయనప్పుడు మనం చేసిన దాడి ఉత్తమ ఫలితాలిచ్చిన మాట వాస్తవం. కానీ ఈసారి పరిస్థితి ఈవిధంగా వుండకపోవచ్చు. అదీకాకుండా ధ్వంసమైనవన్నీ చైనా ఆయుధాలు కనుక, చైనా అహంకారం పూర్తిగా దెబ్బతిన్నది. అంతేకాదు అంతర్జాతీయంగా దాని ఆయుధమార్కెట్ కుప్పకూలిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో పాకి స్తాన్‌ను మరింత బలోపేతం చేసి భారత్‌ను మరింత దీటుగా ఎదుర్కొనేందుకు అవసరమని భా వించిన తమవద్ద ఉన్న ఉత్తమ ఆయుధాలను దానికి సమకూర్చే అవకాశాలే ఎక్కువ. చేతిలో చిల్లిగవ్వలేని పాకిస్తాన్‌కు ఇదొక అయాచితవరంగా మారకూడదనేంలేదు. ఎందుకంటే ప్రస్తుతం భారత్ తన సామర్థ్యం విషయంలో చైనాను కూడా దాటిపోయిందన్న సందేశం ప్రపంచ దేశాల కు వెళ్లింది. ఇదే సమయంలో ఇప్పటివరకు ప్రపంచానికి వెల్లడికాని చైనా ఆయుధ పాటవంలోని డొల్లతనం ప్రస్ఫుటంగా తెలిసిపోయింది. పాకిస్తాన్‌కు ఇప్పటికే ఏవిధమైన పరువు లేదు కనుక ఈ ఓటమితో దానికి పోయిందేమీ లేదు. కానీ చైనా ప్రతిష్ట తీవ్రంగా దెబ్బతిన్నదన్న మాట వాస్తవం. పోయిన ప్రతిష్టను నిలుపుకునేందుకు చైనా అనుక్షణం అవకాశం కోసం ఎదురుచూ స్తుంటుంది. ఇప్పుడు చైనా తన ప్రతిష్ట కాపాడుకోవడం కోసం పాక్‌ను తన ఆయుధ సంపత్తితో మరింత బలోపేతం చేసి భారత్ తనకు సరిసమానంగా ప్రపంచం పరిగణించకుండా వుండటానికి ప్రయత్నించి తీరుతుంది. అమెరికాను మించిపోవాలని ప్రయత్నిస్తున్న చైనా, తనకు సవాలు విసిరే స్థాయిలో భారత్‌ను ఎంతమాత్రం చూడలేదు. దాని దౌర్భాగ్యమేంటంటే అమెరికాతో వాణిజ్య యుద్ధం, ఆపరేషన్ సింధూర్ పుణ్యమాని కుప్పకూలుతున్న డిఫెన్స్ మార్కెట్, మరోవైపు ప్ర పంచ తయారీ హబ్‌గా ఇప్పటివరకు సుస్థిరంగా కొనసాగిన తన పేరు క్రమంగా దెబ్బతింటుండటం, అంతర్గతంగా కుప్పకూలుతున్న ఆర్థిక వ్యవస్థ వంటివి చైనాను పట్టిపీడిస్తున్నాయి. అందువల్ల భారత్‌తో 1962 నాటి దుస్సాహసం ఇప్పుడు చేయడం సాధ్యంకాదు. కేవలం తన ప్రాక్సీ పాకిస్తాన్ ద్వారానే తన లక్ష్యాలు సాధించుకోవాలని చూస్తుంది. ఇక పాకిస్తాన్ జనరల్స్, ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ వంటివారు జిహాదీ ఉద్యమం ద్వారానే తమ పదవులను సుస్థిరం చేసుకోవాలని చూస్తారు కనుక వారు ఉగ్రవాద నెగళ్లను ఎగదోస్తారు తప్ప విరమించుకోరు. ఇక జిహాదీ ఉగ్ర వాదులు తమ మనసుల్లో నాటుకుపోయిన "ఆత్మబలిదానం ద్వారా 72మంది అప్సరసలను చేరుకోవడం" అనే ఒక విచిత్ర విశ్వాసం నుంచి బయటకు రాలేరు. దీనివల్ల ఉగ్రవాదం సమసిపో దు. ఉగ్రవాదులు పుట్టుకొస్తూనే వుంటారనేదానికంటే మతఛాందసులు ఇటువంటి ప్రలోభాలతో ఉగ్రవాదుల ఉత్పత్తిని కొనసాగిస్తూనే వుంటారనుకోవడం సమంజసం. పరివర్తనశీలమైన ఈ ప్రపంచంలో అనుక్షణం యుద్ధతంత్రం మారిపోతున్నది. రాబోయే యుద్ధా లు భౌతికం కంటే సాంకేతికత, కృత్రిమమేథ ఆధారంగా జరుగుతాయని ఆపరేషన్ సింధూర్ చెప్పకనే చెప్పింది. రాబోయేకాలంలో ఎఫ్-16, ఎఫ్-35, ఎస్‌యు-57, సుఖోయ్, రాఫెల్ వంటి యుద్ధవిమానాల వల్ల పెద్దగా ప్రయోజనం వుండకపోవచ్చు. ఎందుకంటే యుద్ధరీతి డ్రోన్‌ల వినియోగంవైపు మళ్లింది. అజర్‌బైజాన్-అర్మీనియా యుద్ధం డ్రోన్ల ప్రాధాన్యతను తెలియజేస్తే, ఆపరేషన్ సింధూర్ డ్రోన్‌లను నిలువరించే రక్షణ సాంకేతికత ఆవశ్యకతను ప్రపంచానికి వెల్లడించింది. ఇంతగా సాంకేతికత మారిపోతున్నప్పటికీ, సంప్రదాయికంగా వస్తున్న జిహాదీ ఉగ్రవాదంలో కూడా ఇవేరకమైన సాంకేతిక పరిజ్ఞానాలు ఉపయోగించే కాలం రాకమానదు. అంటే సాంకేతిక ప్రగతి అనేది ఒక నిరంతర ప్రక్రియ. దానికి అంతుండదు!

ఇప్పటికి ఆపరేషన్ సింధూర్‌లో ఉపయోగించిన సాంకేతిక పరిజ్ఞానం, సమన్వయం విలువ ప్ర పంచానికి వెల్లడైంది కనుక ఈ రెండు అంశాల్లో రాబోయేకాలంలో మరిన్ని కొత్త ఆవిష్కరణలు జరగవచ్చు. అందువల్ల భారత్ రాబోయేకాలంలో సరికొత్త వ్యూహాత్మక పద్ధతులు అనుసరించక తప్పదు. అయితే పాకిస్తాన్‌ను కట్టడిచేయడానికి ఈ సాయుధ పోరాటం లేదా సంఘర్షణ ఎంతమాత్రం పనిచేయవన్నది సుస్పష్టం. ఈ నేపథ్యంలో భారత్ సాంకేతిక అభివృద్ధితో పాటు జిహాదీ ఉగ్రవాదాన్ని ఎదుర్కొనడానికి కొన్ని 'ఉప-సంప్రదాయిక' పద్ధతులు అనుసరించక తప్పదు. ప్రస్తుతం మనదేశం వీటిని అనుసరిస్తున్నది కూడా! 2030 నాటికి ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందన్న అంచనాల నేపథ్యంలో భారత్ ఈవిధంగా సైనిక సంఘర్షణలకు దిగడంఅభివృద్ధిపరంగా ఆత్మహత్యా సదృశమే అవుతుంది. అదీకాకుండా మనల్ని ఆర్థికంగా దెబ్బకొట్టా లనుకునే పాక్, చైనాలకు ఇది వరంలా మారుతుంది కూడా!

ఈ పరిస్థితుల్లో పాకిస్తాన్‌కు నిద్రపట్టకుండా చేయాలంటే, అంతర్గత సంఘర్షణలను చల్లారకుం డా ఎగదోయడమే మార్గం. ఉదాహరణకు ఆపరేషన్ సింధూర్ వల్ల, బలూచ్ విమోచనోద్యమానికి ఎంతో ప్రోత్సాహం లభించింది. పాక్ రక్షణ వ్యవస్థలను, వాయుసేన స్థావరాలను ధ్వంసం చేయడంవల్ల దెబ్బతిన్న పాక్ సైన్యంపై బలూచ్ వీరులు మరింత విరుచుకుపడే అవకాశం లభిం చింది. ప్రస్తుతం ఇది జరుగుతున్నది కూడా. మూలిగే నక్కమీద తాటిపండు పడినట్టు స్వతంత్ర బలూచిస్తాన్‌ను బలూచ్ సాయుధులు ప్రకటించడం, పాకిస్తాన్‌కు కోలుకోలేని దెబ్బ. తన సైన్యాన్ని పూర్తి సాయుధ సంపత్తితో బలూచ్‌లపై దాడులకు ఉపయోగించలేని పరిస్థితి. ఇప్పటికే ఆర్థి కంగా దివాలాతీసిన స్థితిలో ఇంతటి ఖర్చును పాక్ భరించలేదు. పోనీ చావోరేవో అని బలూచ్‌ల పై సైనిక చర్య తీసుకుంటే, వాయువ్య ప్రాంతంలో తాలిబన్లు కాచుకు కూర్చున్నారు. పీఓకేలో ప్రజల నిరసనలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్నాయి. అయితే వీటికి పెద్దగా మీడియా కవరేజీ రావడంలేదు. పంజాబ్ రాష్ట్రం తమకు నీళ్లు వదలడంలేదంటూ సింధూ రాష్ట్ర ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ఇప్పుడు ఏకంగా సింధూ నదీ జలాలను భారత్ ఆపేయడంతో, అసలు మొత్తానికే పాక్ విలవిలలాడుతోంది. నీరు వదలక పోతే రక్తం పారుతుందని బీరాలు పలికిన నాయకులు ఇప్పుడు నోరు మెదపడంలేదు. మన జలశక్తి వనరుల శాఖకు పాకిస్తాన్ ఒక లేఖరాసింది. నీటి ఎద్దడి తీవ్రంగా వుంది...సిందూ జలాలను దిగువకు వదలమన్నది ఆ లేఖ సారాంశం. పాక్ వంటి ధూర్తదేశానికి తక్షణ మరియు శాశ్వత ఇబ్బందిని కలిగించేది సింధూనదీ జలాలు మాత్రమే నన్నది ప్రస్తుతం సుస్పష్టమైంది. భారత ప్రభుత్వం ఈ విషయంలో ఇప్పటివరకు కఠినవైఖరినే అనుసరిస్తోంది.

మరో ముఖ్య విషయమేంటంటే భారత్‌పాక్‌ల మధ్య యుద్ధాన్ని ఆపేసింది తానేనని ట్రంప్ ప్రచారం చేసుకుంటున్నారు. ఒబామాకు నోబెల్ ప్రైజ్ వచ్చినట్టుగానే తనకు కూడా శాంతి బహు మతి రావాలన్నది ఆయన ఆకాంక్ష కావచ్చు. అయితే చైనా విషయంలో ట్రంప్ అనుసరించినట్టు గా మనం కూడా పూర్తి శత్రుత్వ వైఖరితో వ్యవహరించే పరిస్థితి లేదు. ఇది చైనాకూ వర్తిస్తుంది. ఇప్పటికీ మనదేశంలోని చాలా పరిశ్రమలు ముఖ్యంగా ఔషధరంగానికి కావలసిన ముడిసరుకు చైనానుంచే సరఫరా అవుతుంది. రెండు దేశాల మధ్య వాణిజ్యలోటు చాలా అధికం. డోనాల్డ్ ట్రంప్ ఈ వాణిజ్యలోటును అధిగమించడానికి టారిఫ్‌ల యుద్ధానికి తెరతీశారు. ఇదేవిధానం నుసరిస్తే అంతకుమించిన మూర్ఖత్వం మరోటుండదు. ఇప్పటికీ వాణిజ్యం విషయంలో చైనాను మనం పక్కన పెట్టలేం. అందువల్ల ఈ లోటును పూడ్చుకోవడానికి ఇతర మార్గాలు ఎన్నుకోవ డం తప్ప ప్రస్తుతానికి మనం చేయగలిగిందేమీ లేదు. ముఖ్యంగా మనం కూడా ప్రపంచ తయారీ హబ్‌గా తయారవాలంటే ఇప్పటికప్పుడు సాధ్యమయ్యేదీ కాదు. అందువల్ల ఔనన్నా కాదన్నా చైనాతో మనకు 'శత్రూమిత్ర' మిశ్రమ వైఖరి అనుసరించక తప్పదు.

అన్నింటికన్నా మనదేశానికి అత్యంత ప్రమాదకరంగా మారిన అంశం మరోటుంది. అంతర్గతం గా పనిచేస్తున్న దేశవ్యతిరేకులు మరియు అతిచైతన్య దేశభక్తులతో ఇబ్బంది ఏర్పడుతోంది. ఉగ్రస్థావరాలపై దాడులు జరిపిన తర్వాత, పాక్ మనపై యుద్ధానికి ఉపక్రమిస్తే, మనదేశంలో శాంతి కాముకుల లాబీ ఒక్కసారిగా చైతన్యవంతమైంది. యుద్ధంవల్ల అంతా నష్టమే కాబట్టి మనం తక్షణం ఉపసంహరించుకోవాలంటూ ఈ శాంతికాముక లాబీ సుద్దులు చెప్పడం మొదలుపెట్టింది. అంతేకాదు ఉగ్రస్థావరాలను ధ్వంసంచేసి భారత్ తన సామర్థ్యాన్ని ప్రపంచానికి వెల్లడిస్తే, ఈ విజయాన్ని కూడా బలహీనపరచే స్థాయిలో వీరి కథనాలు వెలువడటం విచిత్రం. పహల్గాంలో అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదుల చర్యను మరుగునపడేసి, మనం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని, యుద్ధం మంచిదికాదంటూ వీరి ప్రచారం కొనసా గింది. ఇక అతిచైతన్య దేశభక్తులు సాధ్యాసాధ్యాలు ఆలోచించకుండా పీఓకేను ఆక్రమించాల్సింది ప్రభుత్వం ఈ అవకాశాన్ని చేజేతులారా వదిలేసిందంటూ వీరి భావోద్వేగాలు! ప్రభుత్వంలో వి ధానకర్తలు, పటిష్ట నాయకత్వం అటువంటి అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకుం టారు. అంతేకాని, తాత్కాలిక భావోద్వేగాలకు లేదా యుద్ధంవల్ల నష్టం వస్తుందని చెప్పే సుద్దులను వారు పట్టించుకోరు. ఆపరేషన్ సింధూర్ వల్ల మన ప్రతిష్ట పెరగడమే కాదు, డిఫెన్స్ రంగ ఉత్పత్తుల ఎగుమతుల విషయంలో మనకు సానుకూల వాతావరణం ఏర్పడిందన్నది సత్యం. ప్రపంచం మనల్ని చూసే విధానంలో సమూలంగా మార్పు తీసుకొచ్చింది. దీన్ని ఈ రెండు వర్గాలుగుర్తించాలి.

నేటిధాత్రి

# జిల్లాల అనుబంధం

## 'దళిత రత్న అవార్డు ప్రధానం'



బాలానగర్, నేటిధాత్రి:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా.. హైదరాబాదులోని సికింద్రాబాద్ బల్కర్ క్లానిక్ గార్డెన్ లో సోమవారం దళిత రత్న అవార్డు ప్రధానం చేశారు. బేడ బుడగ జంగాల హక్కుల దండు వ్యవస్థాపక అధ్యక్షులు చింతల రాజలింగం ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన కళ్లెం యాదయ్యకు దళితరత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు ఉత్సవాల సందర్భంగా తనకు దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం సంతోషంగా ఉదన్నారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు

# నేటి ధాత్రి వార్తకు విద్యుత్ అధికారుల స్పందన



నిజాంపేట: నేటిధాత్రి నేటి ధాత్రిలో ప్రచురితం అయిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. ఈ మేరకు నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో గ్రామానికి చెందిన టేకుమల్లి యాదయ్య పొలం వద్ద 11 కేవి కరెంట్ వైర్లు "ప్రమాదకరంగా 11 కేవి విద్యుత్ వైర్లు" అనే శీర్షికతో శనివారం ప్రచురితం కాగా సంబంధిత కరెంట్ ఏఈ గణేష్ స్పందించి సిబ్బందిని పంపించి నూతన స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతు యాదయ్య మాట్లాడుతూ.. తమ సమస్య పరిష్కారానికి తోడుగా నిలిచిన నేటి ధాత్రి న్యూస్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

### 11 కెవి వైర్లు వేలాడుతున్న పట్టించుకోని అధికారులు

నిజాంపేట, నేటిధాత్రి

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామ రైస్ మిల్ పక్కన రైతు టేకుమల్లి యాదయ్య పొలంలో వేలాడుతున్న 11 కెవి కరెంటు వైర్లు నెత్తి పైన మీటర్ దూరంలో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. అని ఎన్నిసార్లు సంబంధిత లైన్మెన్ కు విద్యుత్ అధికారులకు తెలిపిన ఫలితం లేకుండా ఉందని ప్రస్తుతం ఆ స్థలంలో వరి పంటలు కోసి ఖాళీగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆ యొక్క వేలాడుతున్న వైర్ల నుంచి ప్రమాదం జరగకుండా కాపాడుతారని రైతు యాదయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే సంబంధిత విద్యుత్ అధికారులు బాధ్యత వహించాలని రైతు యాదయ్య తెలిపారు.



నేటిధాత్రి

https://epaper.netidhatri.com/clip/1551117 May 2025Page 5

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి



జహీరాబాద్ నేటిధాత్రి:

జహీరాబాద్ పట్టణంలో ఆదివారం జరిగిన దా?? శేషు బాబు గారి కుమారుల పుట్టు పంచెల కార్యక్రమంలో పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం,మండల్ బొంకేట్ హాల్ లో జరిగిన ధనసిరి రవీందర్ రెడ్డి బావమరిది రిసెప్షన్ వేడుకల్లో మరియు ఈద్గా ప్రెసిడెంట్ మజీద్ సోదరుని కూతురి వివాహం మరియు దా??మహ్మద్.సలావుద్దీన్ కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని వారికి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి.వారితో పాటు సిడిసి చైర్మన్ ముబీన్,మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి నల్లా,విలాల్ పూర్ సొసైటి చైర్మన్ రియాజ్,కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ నరేష్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజమియా,మాజీ కౌన్సిలర్లు రంగా అరుణ్,మోతిరాం నాయక్,జమీంగిర్,రాములు నేత,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గౌని శివకుమార్,ఇమామ్ పటేల్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలి



తొర్రూరు (డివిజన్) నేటిధాత్రి:తాటి చెట్టుపై నుండి జారి పడి మృతి చెందిన గీత కార్మికులకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్,డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్ లు కోరారు.మండలంలోని కంఠాయపాలెం గ్రామానికి చెందిన పల్లె యాకయ్య గత 25 రోజుల క్రితం తాటి చెట్టు పైనుంచి పడి వరంగల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన పల్లె యాకయ్య గౌడ్ కుటుంబాన్ని గౌడ సంఘం ప్రతినిధులు,గోపా నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు మండలంలో తాటి చెట్టు నుంచి పడి చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం గీతా కార్మికులకు కొరకు సేఫ్టీ మోకులు వెంటనే ఇవ్వాలని, చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వచ్చే ఐదు లక్షల ఎక్స్గ్రేషియా కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సహకార పరపర సంఘం అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ గౌడ్,కౌండిన్య సహకార పర్పస్ సంఘం కార్యదర్శి కుంభ మహేష్ కుమార్ గౌడ్, ట్రెజరర్ పరిదీలా వెంకటేశ్వర్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అసోసియేషన్ అధ్యక్షులు చీకటి అశోక్ గౌడ్, ముఖ్య సలహాదారులు గట్టు కమలాకర్ గౌడ్,కంఠ మహేశ్వర గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, గ్రామ గౌడ సంఘ పెద్దలు పల్లె సర్వయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లు 2025 కు వ్యతిరేకంగా మే 24న జహీరాబాద్‌లో నిరసన కార్యక్రమం జరగనుంది

- ఈ చారిత్రాత్మక నిరసన సమావేశానికి మౌలానా ఖలీద్ సైఫుల్లా రెహమానీ అధ్యక్షత వహిస్తారు,మౌలానా అబూ తాలిబ్ రెహమానీ మరియు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ ప్రత్యేక అతిథులుగా పాల్గొంటారు.



జహీరాబాద్ నేటిధాత్రి:

జహీరాబాద్. వక్ఫ్ బచావో దస్తూర్ బచావో ప్రచారం కన్వీనర్ ముఫ్తీ అబ్దుల్ సబూర్ ఖైమి, వక్ఫ్ సవరణ చట్టం 2025 కు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఉద్యమం సమాచారం ప్రకారం, వక్ఫ్ బచావో దస్తూర్ బచావో ప్రచారంలో భాగంగా, తహాఫుజ్ దస్తూర్ మరియు అవుకాఫ్ సమావేశం అనే ఆల్ పార్టీ గ్రాండ్ చారిత్రాత్మక నిరసన సమావేశం సంగారెడ్డి జిల్లా స్థాయిలో మే 24, 2025 శనివారం, అస్ర్ ప్రార్థనల తర్వాత రాత్రి 10 గంటల వరకు ఈద్గా మైదాన్ జహీరాబాద్‌లో ఈద్గా మైదాన్‌లో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఫకీహ్ అస్ర్ హజ్రత్ మౌలానా ఖలీద్ సైఫుల్లా రెహ్మానీ అధ్యక్షతన జరుగుతుంది, దీనిలో ప్రత్యేక అతిథులుగా ఖతీబ్ షోలా బయాన్ హజ్రత్ మౌలానా అబూ తాలిబ్ రెహ్మానీ, హజ్రత్ మౌలానా ముఫ్తీ ఖలీల్ అహ్మద్, అమీర్ జామియా నిజామియా, బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, సభ్యుడు పార్లమెంట్ హైదరాబాద్, మిస్టర్ అక్బర్ నిజామీ, హజ్రత్ మౌలానా హఫీజ్ పీర్ షబ్బీర్, జమియత్ ఉలేమా తెలంగాణ అధ్యక్షుడు, హజ్రత్ మౌలానా హుసాముద్దీన్ జాఫర్ పాషా. హజ్రత్ మౌలానా గియాస్ అహ్మద్ రషాది సాహిబ్ హజ్రత్ మౌలానా షఫీక్ ఆలం జామి జమియత్ అహ్లే హదీస్ తెలంగాణ ప్రతినిధి ఖలీద్ ముబాషిర్-ఉల్-జాఫర్ అమీర్ జమాత్-ఇ-ఇస్లామి తెలంగాణ జియావుద్దీన్ నాయర్ అధ్యక్షుడు తమీర్-ఎ-మిల్లత్ శ్రీ అబ్దుల్ అజీజ్ %వీూ×% సయ్యద్ మతీనుద్దీన్: ఖాద్రీ సయ్యద్ మసూద్ హుస్సేన్ ముజ్తహిద్ అధ్యక్షుడు అంజుమాన్ మహద్వియ్య ముహమ్మద్ అలీ షబ్బీర్ సలహాదారుడు తెలంగాణ సురేష్ కుమార్ షెట్కర్ పార్లమెంటు సభ్యుడు జహీరాబాద్ కె. మాణిక్ రావు అసెంబ్లీ సభ్యుడు జహీరాబాద్ నియోజకవర్గం డాక్టర్ చంద్రశేఖర్ ఇన్-చార్జ్ జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం తన్వీర్ మాజీ చైర్మన్ తంగానా అజ్మతుల్లా హుస్సేని వక్ఫ్ బోర్డు చైర్మన్ తెలంగాణ అఫ్జల్ హుస్సేన్ ఖుస్రో పాషా చైర్మన్ హజ్ కమిటీ తెలంగాణ అతి ముఖ్యమైన ప్రసంగాలు చేస్తారు. అదనంగా, ఇతర మతాల నాయకులు ప్రసంగాలు ఇస్తారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మౌలానా అతీక్ అహ్మద్ ఖాస్మీ, మౌలానా అబ్దుల్ ముజీబ్ ఖాస్మీ, ముఫ్తీ నజీర్ అహ్మద్ హుసామీ, నజీముద్దీన్ ఘోరీ, అయూబ్, జమాతే ఇస్లామీ, అతిక్ హక్కానీ, అహ్లే హదీత్, అహ్లే హదీథ్, మిస్టర్, యూసుఫ్, ఆప్షన్ కమిటీ సభ్యుడు. బాష్మ్, దావత్ తబ్లీగ్ - హఫీజ్ అక్బర్, అబ్దుల్ ఖదీర్, జమియాత్ ఉలేమా, మిస్టర్ మౌల్వీ ఖాజీ జియావుద్దీన్, మిస్టర్ ఫర్హాన్ ఖాద్రీ, అహ్లే సున్నత్ వాల్ జమాత్, అబ్దుల్ మజీద్, సఫా బైతుల్ మాల్,జమీల్ అర్షద్ కాంగ్రెస్ పార్టీ, మొహియుద్దీన్ షేక్ ఫరీద్ టిఆర్ఎస్ పార్టీ. అథర్ సాహిబ్ అజ్మత్ సాహిబ్ వైస్ చైర్మన్ ఎంఐఎం ముఫ్తీ అబ్దుల్ బాసిత్ సాహిబ్ కోహీర్ మండల్, అబ్దుల్ మజీద్ సాహిబ్ హుజ్రా సంగం మండల్, బషీర్ అహ్మద్ సాహిబ్ హఫీజ్ ఖలీల్ మక్దం పాలి మండల్, ముఫ్తీ జమీర్ నియా లకల్ మండల్ మాట్లాడుతూ, ఈ సమస్య యొక్క ప్రాముఖ్యత మరియు పరిస్థితి యొక్క సున్నితత్వాన్ని దృష్టిలో ఉంచుకుని, మతం లేదా మతంతో సంబంధం లేకుండా ఇస్లాం సోదరులందరూ నిర్ణీత సమయంలో నిరసన సమావేశంలో పాల్గొని, తమ జాతీయ ఐక్యత మరియు మతపరమైన మద్దతును ప్రదర్శించి, ఈ నల్ల చట్టానికి వ్యతిరేకంగా తమ నిరసనను నమోదు చేసుకోవాలని అన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎంపీ బిబి పాటిల్



జహీరాబాద్ నేటిధాత్రి:

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం చిన్నచల్మెడ గ్రామంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకకు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ హాజరయ్యారు. గ్రామ మాజీ సర్పంచ్ గాజుల బాలకిష్టయ్య మనవరాలు లక్ష్మి (రమ్యశ్రీ )-భగత్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాలోన్నారు.

## బసవేశ్వరుడు ఆదర్శనీయుడు..!

- డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్



జహీరాబాద్ నేటిధాత్రి:ఝరాసంగం జగద్గురు మహాత్మా బసవేశ్వరుడి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ అన్నారు. ఆదివా రం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం మేదపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన బసవేశ్వర స్వామి విగ్రహాన్ని బర్దిపూర్, మల్లన్న గట్టు, ధనశ్రీ పీఠాధిపతులు సిద్దేశ్వర స్వామి, బసవలింగ, వీరేశ్వర శివాచార్య లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు అన్ని వర్గాల ప్రజలను భక్తి మార్గం వైపు మళ్లించేందుకు అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు పరమేశ్వర్ పాటిల్, సంగమేశ్వర్, వినీల నరేష్, చంద్రయ్యతో పాటు వివిధ గ్రామా భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులుగ బుర్ర లక్ష్మణ్ గౌడ్



చిట్యాల, నేటిధాత్రి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రం కాంగ్రెస్ టౌన్ కమిటీ అధ్యక్షులుగా బుర్ర లక్ష్మణ్ గౌడ్ ను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి తెలిపారు, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశం మేరకు చిట్యాల మండల కేంద్రం కార్యకర్తలు నాయకులు జిల్లా, మండల నాయకత్వం సమావేశంలోచిట్యాల టౌన్ కమిటీ అధ్యక్షులుగా బుర్ర లక్ష్మణ్ గౌడ్లి ఏకగ్రీవంగా రెండోసారి జరిగింది. ఈ సందర్భంగా బుర్ర లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ నా ఎన్నిక కుసహకరించిన ఎమ్మెల్యేకు జిల్లా నాయకులకు మండల నాయకులకు కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చిట్యాల టౌన్ ఎంపీటీసీ లా పరిధి ఇంచార్జ్ లు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మరియు జయశంకర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ మరియు రాష్ట్ర మహిళా కార్యదర్శి పింగిలి జ్యోతి, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా కార్యదర్శి చిలకల రాయకుమురు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ అల్ల కొండ కుమార్ కాంగ్రెస్ మండల నాయకులు చిలుములరాజమౌళి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి విన్నపం




సిరిసిల్ల,:(నేటిధాత్రి)

సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని ఆదివారం రోజు సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ దీర్ఘకాలకు సెలవు పై వెళ్లడం వలన మునిసిపల్ జరుగు అభివృద్ధి కార్యక్రమాలు పాలనపరమైన వ్యవహారాలన్నీ ఆటంకాలు ఏర్పడుతుంది. కేవలం కొద్దిరోజుల వరకే కమిషనర్ లీవ్ లో వెళితే బాగుండేది కానీ దీర్ఘకాలం సెలవు పై వెళ్లడం వలన 39 వార్డులతో ఉన్న సిరిసిల్ల పట్టణం చాలా పెద్ద మున్సిపల్ గా ఉన్న వ్యవహారాలలో ఎన్నో ఆటంకాలు ఏర్పడుతున్నవి. మున్సిపల్ కు ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఉన్నప్పటికీ కూడా ఇలాంటి సంఘటన ఎదురు కావడం పాలకవర్గం లేకపోవడంతో ఎవరు కూడా దీని మీద శ్రద్ధ కనబడుచుక పోవడం ఒకింత బాధ కలిగించి ప్రభుత్వానికి ప్రభుత్వం తరపున విప్ గా ఉన్న ఆది శ్రీనివాస్ చొరవ తీసుకొని పూర్తిస్థాయిలో కమిషనర్ నియమించాలి కలెక్టర్ ప్రభుత్వానికి తెలియజేసి పూర్తి కలెక్టర్ నియమించాలి పాలన పాలనమైన వివారాలల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా కమిషనర్ నియమించాలని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యం కార్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చీకోట అనిల్ సహాయ కార్యదర్శి, కుసుమ గణేష్ కోశాధికారి చెప్ప దేవదాస్ సభ్యులు, నల్ల మురళి మేము ప్రజల పక్షాన కమిషనర్ నియమించాలని కోరుతున్నాము.

## జువ్వెంతుల లక్ష్మారెడ్డి కుటుంబనికి సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం పరామర్శ



సిరిసిల్ల, (నేటిధాత్రి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘము సంయుక్త కార్యదర్శి బోయిన పల్లి మండలం మర్లపేట గ్రామానికి చెందిన జువ్వెంతుల లక్ష్మారెడ్డి ఈరోజు గుండెపోటుతో మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించి జిల్లా రెడ్డి సంఘము తరపున దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరితో పాటుగా జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, కోశాధికారి ఏడమల హనుమంత రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తీపి రెడ్డి కిషన్ రెడ్డి రామన్నపేట మాజీ సర్పంచ్ కమటం అంజిరెడ్డి,రెడ్డి సంఘం జిల్లా నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి ఏమి రెడ్డి సురేందర్ రెడ్డి గ్రామ రెడ్డి సంఘం సభ్యులు పాల్గొని సానుభూతి వ్యక్తం చేశారు.

## హజ్ యాత్రకు షేక్ ఫరీదుద్దీన్ ఘనంగా వీడ్కోలు పలికిన ముస్లింలు సోదరులు



జహీరాబాద్ నేటిధాత్రి:

జహీరాబాద్ సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు షేక్ ఫరీదుద్దీన్ హజ్ యాత్రకు బయలుదేరిన సందర్భంగా జహీరాబాద్ ఎంపీ అధ్యక్షుడు ముహమ్మద్ అయూబ్ అహ్మద్ ఇంట్లో విందు ఏర్పాటు చేశారు. శాలువాలు, పువ్వులు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హజ్ యాత్ర వెళ్తున్న యాత్రికుల ప్రయాణం సురక్షితంగా సఫలంగా సాగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఆ అల్లాహ్ దయతో అందరూ హజ్ యాత్ర సంపూర్ణం చేసుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. ఆ అల్లాహ్ ఆశీస్సులు దేశ ప్రజలందరి పై ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు.

## 23న జహీరాబాద్ కు సీఎం రాక: ఎంపీ



జహీరాబాద్ నేటి ధాత్రి: జహీరాబాద్ పట్టణంలో ఈనెల 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి పర్యటిస్తారని ఎంపీ సురేష్ షెట్కార్ తెలిపారు. జహీరాబాద్ లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. జి రోడ్డు, రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఝరసంగం మండలంలోని కేంద్రీయ విద్యాలయం పనులకు శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అల్లల్ రోడ్డు, బైపాస్ మైదానం లో బహిరంగ సభ జరుగుతుందని వివరించారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ

## త్రాగునీటి బోర రిపేర్ చేయించిన మాజీ కౌన్సిలర్ బండారు కృష్ణ



**వనపర్తి నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో నవత ట్రాన్స్ పోర్ట్ దగ్గర 15 వార్డులో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ త్రాగునీటి బోరును దగ్గరుండి మున్సి పల్ కార్మికులతో రిపేర్ చేయించారు . బోరు పనిచేయందున 15 వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ బండారు కృష్ణ దృష్టి కి తెచ్చారు .వెంటనే ఆయన స్పం దించి మున్సిపల్ అధికారుల తెలిపి త్రాగునీటి బోరును రిపేరు చేయిం చారు . ఈ మేరకు 15 వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ బండారు కు ఈమేరకు కొంపల రమేష్ కొంపల సురేష్ బండారు సూరి పాపి శెట్టి శ్రీనివాస్ ఆర్ ఎంపీ డాక్టర్ దానియల్ ఇలియాస్ ప్రజలు ఒక ప్రకటన లో కృతజ్ఞతలు తెలిపారు

# రోడ్లపై విగ్రహ తయారీ కేంద్రాలు....!!!


- నిబంధనలకు విరుద్ధంగా రేకుల షెడ్డుల నిర్మాణం
- చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులు, గ్రానైట్ పెర్మిషన్ లేకుండానే వ్యాపారం
- లక్షల్లో వ్యాపారం, పట్టించుకొని ఆదాయపు శాఖ అధికారులు?
- ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న విగ్రహ తయారీ పరిశ్రమలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు., తడకల షెడ్డుకు విద్యుత్ కనెక్షన్ లు?
- మామూళ్ల మత్తులో మున్సిపల్ సిబ్బంది, విద్యుత్ అధికారులు?
- దుమ్ము దూలితో వాహనదారులకు ఇబ్బందులు
- జీఎస్టీ లేదు, బిల్లు బుక్కులు లేవు, రోజుకు లక్షల రూపాయల వ్యాపారం
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న విగ్రహ వ్యాపారాలు.
- ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఉండాల్సిన పరిశ్రమ కేంద్రాలు, రోడ్ల మీద తడకల షెడ్డు వేసి అక్రమ వ్యాపారం
- చిన్న స్థాయి, పై స్థాయి ఉన్నతాధికారుల వరకు అందరికీ ముడుపులు?



**వరంగల్, ములుగు రోడ్డు, నేటిధాత్రి** ప్రభుత్వ జాగా, కెనాల్ కాలువకు ఆనుకొని దర్జాగా తడకల (రేకుల) షెడ్డు వేసి, అక్రమంగా విద్యుత్ కనెక్షన్ తీసుకుని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా విగ్రహాల తయారీ నడుపుతున్న నిర్వాహకులు. వివరాల్లోకి వెళితే వరంగల్ ములుగు రోడ్డు నుండి ఆరేపల్లికి వెళ్ళే దారిలో, పెద్దమ్మగడ్డ కెనాల్ కాలువ పక్కన, అలాగే ఆరేపల్లి వ్యవసాయ క్షేత్రం ముందు ఉన్న విగ్రహ తయారీ నిర్మాణ కేంద్రాలు అక్రమంగా తడుకలు, రేకుల షెడ్డులు వేసి, ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా నడుపుతున్న తీరు. ప్రధాన రహదారిపై వ్యాపారానికి ఎవరు పెర్మిషన్ ఇచ్చారు? విద్యుత్ కనెక్షన్ ఎలా వచ్చింది? రోజు విగ్రహాలు తయారీ వలన దుమ్ము ధూళి వెలువడుతూ వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్న పట్టించుకొని మున్సిపల్ అధికారులు. ఇక్కడ తయారు చేసిన విగ్రహాలను వేల రూపాయలకు అమ్ముతూ ఎలాంటి జీఎస్టీ కానీ, బిల్లు బుక్కులు కూడా లేకుండా అమ్ముతున్న నిర్వాహకులు. ట్రేడ్ లైసెన్స్ కూడా లేకుండా, అక్రమంగా నడుపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న విగ్రహ తయారీ కేంద్రాలను సీజ్ చేయాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా దర్జాగా రోడ్డు మీద పట్ట పగలు అక్రమ వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజల విన్నపం. ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతాల్లో ఉండాల్సిన తయారీ పరిశ్రమ కేంద్రాలు, ప్రధాన రహదారులపై ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారం కొనసాగించడం, తనిఖీలు చేయాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులు, గ్రానైట్ పెర్మిషన్ లేకుండానే వ్యాపారం? లక్షల్లో వ్యాపారం, పట్టించుకొని ఆదాయపు శాఖ అధికారులు? విజిలెన్స్ అధికారులు స్పందిస్తారా లేదా వేచి చూడాలి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తయారి కేంద్రాలను వేరే చోటికి తరలించాలని ప్రజలు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చందుపట్ల కీర్తిరెడ్డి

- తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి



**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలంలోని బిజెపి నాయకులు సుప్రియ వెడ్స్ క్రాంతి కుమార్ గౌడ్ వివాహం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి హాజరై నూత న వధూవరులను ఆశీర్వదిం చిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందు పట్ల కీర్తి రెడ్డి నూతన దంపతు లను అక్షింతలు వేసి శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు చదువు రామచంద్రా రెడ్డి మండల అధ్యక్షులు నర హరి శెట్టి రామకృష్ణ జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ కానుగుల నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి బూత్ అధ్యక్షులు సుధాకర్ మేకల సుమన్ కోమటి రాజశేఖర్ బిల్లా రాజ్ కుమార్ దేశెట్టి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘటిత సహకార శక్తి పెంపు కోసం సక్రృషి ఉద్యమం




- విజయవంతమైన 19వ వార్షిక మహాసభ..
- 10 వ సారి అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీనివాస్ గౌడ్..

**నర్సంపేట, నేటిధాత్రి:**
గ్రామీణ ప్రజల్లో సమిష్టిగా పొదుపు చేయు అలవాట్లు ప్రవేశపెట్టి సంఘటితంగా సహకార శక్తిని పెంపొందించడం కోసం స్వకృషి ఉద్యమం పనిచేస్తుందని దుగ్గొండి పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ అన్నారు. నర్సంపేట మండలంలోని చంద్రయ్య పల్లి గ్రామంలో గల చంద్ర పురుషుల పొదుపు సంఘం 19 వార్షిక మహాసభ సంఘ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. 2024 జనవరి నుండి 2025 మార్చి నెల వరకు సంఘంలో జరిగిన లావాదేవీలు,ఆస్తుల వివరాల పట్ల నివేదిక రూపంలో అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ప్రవేశపెట్టారు. పొదుపు సంఘంలో నిర్వహిస్తున్న వివిధ ఖాతాల పట్ల మహాసభలో చర్చించి సంఘం అభివృద్ధి కోసం పలు సలహాలు సూచనలతో చర్చించుకున్నారు. 2025 మార్చి నెల వరకు 410 మంది సభ్యులతో రూ. 60 లక్షల 76 వేల 567 నిధులు ఉన్నట్లు గణకుడు ఏడెల్లి మహేందర్ రెడ్డి తెలియజేశారు.ముఖ్య అతిథులుగా హాజరైన సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ సంఘం సమర్థవంతమైన సేవలు అందించడం ద్వారా సభ్యుల ఆర్థిక సాంఘిక స్థితిని మెరుగుపరుస్తామని పేర్కొన్నారు.ఆర్థిక అవసరాలను తీర్చడం కోసం స్వకృషి ఉద్యమ పొదుపు సంఘాలు ఎంతగానో దోహదపడుతున్నాయని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల కుమారస్వామి పేర్కొన్నారు. ఉత్తమ సంఘ సభ్యునిగా ఎన్నికైన వరంగంటి ప్రవీణ్ రెడ్డి, ఉత్తమ పాలకవర్గ సభ్యులు భాషబోయిన రాజు, ఉప్పుల రాజు, బానోతు రమేష్,కందుల శ్రీనివాస్ గౌడ్ లకు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.

### నూతన అధ్యక్ష,ఉపాధ్యక్షుల ఎన్నిక..

2025 - 26 సంవత్సరానికి గాను నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపిక కోసం ఎన్నికల నిర్వహించగా సంఘం అధ్యక్షులుగా కందుల శ్రీనివాస్ గౌడ్ , ఉపాధ్యక్షులుగా వడ్డేపల్లి మృత్యుంజయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ ప్రకటించారు.




### అధ్యక్షుడిగా 10వ సారి ఎన్నికైన శ్రీనివాస్ గౌడ్..

చంద్రయ్యపల్లి గ్రామంలో సహకార వికాస సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చంద్ర పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులుగా వరుసగా పదవసారి ఎన్నికయ్యారు. తన ఎన్నిక పట్ల మరింత బాధ్యత పెరిగిందని అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బానోతు రమేష్, భాషబోయిన రాజు, పాక రాజయ్య, సలపాల ప్రభాకర్, భాషబోయిన చరణ్ రాజ్,మామిడి ఐలయ్య,ఉప్పుల రాజు,బానోతు సాంబయ్య,అజ్మీర జితేందర్, సయ్యద్ బషీర్ తోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు

- మండల విద్యాశాఖ అధికారి యస్. వెంకటేశ్వర్లు..



**నర్సంపేట, నేటిధాత్రి:** మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఇన్ సర్వీస్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దుగ్గొండి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుగ్గొండి మండలం లోని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులకు వేసవి సెలవులలో ఈ నెల 20 నుండి 2025 వరకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాలు దుగ్గొండి మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్వహించబడునని వివరించారు. శిక్షణా కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందన్నారు.తెలుగు ,ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం విషయాలలో విద్యా సామర్థ్యంతో పాటు ఎఫ్ఎల్ఎన్ లపై రిసోర్స్ పర్సన్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంఈఓ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తెలుగు, ఆంగ్లంలలో చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు సాధించడం, పరిసరాల విజ్ఞానంలో భావనలు నేర్చుకునేలా రాబోయే విద్యా సంవత్సరంలో ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో విద్యార్థులకు నేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలబాలికలు ఫౌండేషన్ లిటరసీలో భాగంగా విద్యాసామర్థ్యాలను సాధించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఉంటుందని ఎంఈఓ యస్. వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

- ప్రిన్సిపాల్ డా.బి.సంతోష్ డమార్



**పరకాల, నేటిధాత్రి**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే నాణ్యమని విద్యాబోదన అందుతుందని పరకాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ అన్నారు.అపార అనుభవం మరియు సెట్,నెట్,పిహెచ్డి పిడిఎఫ్ లాంటి విద్యా అర్హులు కలిగిన అజ్ఞ్యాపకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే ఉంటారనే విషయాన్ని గమనించాలని చెప్పారు.దోస్త్ మొదటి ప్రక్రియ ఈ నెల 21 వతేదీతో ముగుస్తుందని ఇంటర్,డిప్లమ పూర్తి చేసిన విద్యార్థిని,విద్యార్థులు పరకాల మరియు పరిసర గ్రామలలోని వారు దోస్త్ కేంద్రంను సంప్రదించి అడ్మిషన్ పొందాలని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు.వివరాలకు కళాశాల దోస్త్ కోఆర్డినేటక్ డా.మల్లయ్య చరిత్ర అధ్యాపకులు,పోస్తే టెక్నికల్ అసిస్టెంట్,కంప్యూటర్ అధ్యాపకులు డాక్టర్.దుప్పటి సంజయ్ కుమార్ లని సంప్రదించాలని తెలిపారు.

## ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి



- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు
- ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు..

**నర్సంపేట, నేటిధాత్రి:** ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం దగ్గర సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డిలోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని కొనియాడారు. సహచరులు పుచ్చలపల్లి సుందరయ్యను "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచేవారని అన్నారు. సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు.స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం - దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు గొప్ప కమ్యూనిస్టు నాయకుడు అని పేర్కొన్నారు.పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేసిన సుందరయ్య ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్లి ఆదర్శ కమ్యూనిస్ట్ పార్టీ నేతగా మన్ననలు పొందాడన్నారు. నిజాం పాలన కాలంలో సాగిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ఒక ముఖ్యమైన ఘట్టం. ఆ పోరాటానికి నాయకత్వం వహించిన వాళ్లలో ముఖ్యులు సుందరయ్య అని ఆ పోరాటం చివరి దశలో 1948 నుండి 1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపాడని అన్నారు. భూస్వామి విధానాలకు వ్యతిరేకంగా జాగిరిదారులకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు ఉద్యమనేత అని చెప్పారు. ఆ పోరాటంలో 10 లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేశారని ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. పేదల ఆకలి తీర్చేందుకు అంబలి కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. పేదల నిత్యవసర అవసరాలు తీర్చేందుకు పట్టణం నుండి తన సైకిల్ పై నిత్యవసర వస్తువులు తెచ్చి గ్రామంలో పేదలకు పంపిణీ చేసేవారని, పేదల కోసం ఆసుపత్రి ఏర్పాటు, యువకుల కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారని వివరించారు. 1930 లోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కుల వివక్షత వ్యతిరేకంగా పోరాడాం న్నారు, ప్రజల భాగస్వామ్యంతో బందరు కాల్వ పూడిక తీసి రైతులకు మేలు చేశారన్నారు. ఆనాడే కూలి సంఘం,కర్షక సంఘం, కార్మిక సంఘాలను స్థాపించారని గుర్తు చేశారు. చివరి శ్వాస వరకు అను నిత్యం పేదప్రజల కోసం పోరాడిన సుందరయ్య పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చు కొని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి,పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కంది కొండ రాజు బేంబెలి మలహాల్ రావు, కలకోట అనిల్, ఎండీ ఫరిదా, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, రుద్రరపు లక్ష్మి నాయకులు జగన్నాధం కార్తీక్, గణిపాక ఇంద్ర,యాక లక్ష్మి, ఎల్లయ్య, సంతోష్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గోదాం ను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

**పరకాల నేటిధాత్రి**
పరకాల వ్యవసాయ మార్కెట్లో 2వేల మెట్రిక్ టన్నుల నిలువ చేసే ధాన్యపు బస్తాల గోదాంను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ లు దాసరి బిక్షపతి, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి,నల్లెల్ల కుమారస్వామి,మేనేజర్ రాజు, హమాలి యూనియన్ గౌరవ అధ్యక్షులు లంకదాసరి అశోక్, మార్కెట్ సిబ్బంది రాజేష్ పెద్ద ఎత్తున హమాలి సంఘంనాయకులు,యూనియన్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.



## ఇంపాక్ట్ బెస్ట్ స్పీకర్ అవార్డ్ గ్రహీత

- పత్తిపాక గ్రామ నివాసి రామాంజనేయులు



**శాయంపేట నేటిధాత్రి**
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామ నివాసికి ఇంపాక్ట్ బెస్ట్ స్పీకర్ అవార్డు లభించింది.హైదరాబాద్‌లోని ఎఫ్ టిసిసిఐ హాల్‌లో జరిగిన సమావేశంలో ఇంపాక్ట్ ఇంటర్నే షనల్ రీజియన్ 11- పాత మహబూబునగర్, కర్నూ ల్ ,అనంతపూర్, కర్ణాటక నుండి ఇంఫాక్ట్ బెస్ట్ స్పీకర్ అవార్డ్ అందుకున్నాడు. ఈ అవార్డు రావడం ఎంతో గర్వకారణం. ఈ గుర్తింపు నా జీవిత ప్రయాణంలోఒక టీచర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రతిభావంత మైన మోటివేషనల్ స్పీకర్‌గా ఒక గొప్ప మైలురాయిగా నిలిచింది. ఇది కేవలం ప్రారంభ మాత్రమే అని నేను నమ్ముతు న్నాను. అవార్డు గ్రహీతకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గంపా నాగేశ్వర్ రావు ఫౌండర్, ఇంపాక్ట్ ఇంట ర్నేషనల్ నూనే సుదర్శన్, మాధవి, రవీంద్ర ధీర రీజినల్ ప్రెసిడెంట్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో మహా అన్నప్రసాద వితరణ

**పరకాల నేటిధాత్రి**
పరకాల మండలంలోని మల్లక్కపేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం మల్లక్కపేట లో సోమవారం రోజున వివిఎస్సార్ ఫ్యామిలీ మార్ట్ యాజమాన్యం పరకాల,నర్సంపేట మరియు దోషిని మహేష్,శ్రీనివాస్ నాగారం లు మహా అన్న ప్రసాద వితరణ హనుమాన్ మాలాధారణ దీక్ష స్వీకరణలో ఉన్న హనుమాన్ స్వాములకు మహా అన్నప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అలాంటి అవకాశాన్ని కల్పించిన శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ అంబీర్ మహేందర్ కి సహకరించిన ఆలయ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# బాలురను ఉత్తమ విద్యకు దూరం చేస్తున్న ప్రభుత్వం

**●అల్గునూర్ సివోఈ నుండి బాయ్స్ హాస్టల్ పిల్లలను వేరే హాస్టల్ కు తరలించవద్దు -మచ్చ రమేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి**



కరీంనగర్, నేటిధాత్రి:

2007 సంవత్సరంలో ఉత్తర తెలంగాణ విద్యార్థుల కొరకు అత్యుత్తమ విద్యను ఐఐటి మరియు నీట్ పరీక్షల గుర్తి ఆనాడు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కరీంనగర్ జిల్లా అలుగునూరు గ్రామంలో స్థాపించడం జరిగిందని, గురుకుల వ్యవస్థలోనే మొదటిసారి కోఎడ్యుకేషన్ విధానంలో ఎనిమిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్య వరకు స్థాపించి ఎన్నో ఉత్తమ ఫలితాలను తీసుకురావడం జరిగింది. కారణాలేవైనప్పటికీ నేడు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ , కోఎడ్యుకేషన్ విధానంలో నడుస్తున్న ఈకళాశాలను కేవలము బాలికలకు మాత్రమే పరిమితం చేస్తూ బాలురకు ఉత్తమ విద్యా విధానాన్ని దూరం చేస్తున్న వైనం కుట్రతో కూడుకున్నదని భావించక తప్పడం లేదు. ఏకారణం చేతనో ఉత్తర తెలంగాణ బాలురకు ప్రీమియర్ సివోఈ పాఠశాలలను దూరం చేస్తూ ఈప్రాంతపు వారికి తీరని అన్యాయము చేస్తున్నారు. గౌలిదొడ్డిలో మల్టీజోన్ రెండు నందు బాలురకి మరియు బాలికలకు వేరువేరుగా ఉత్తమ విద్యకొరకు సివోఈలను స్థాపించడం జరిగింది. రాష్ట్రస్థాయి అడ్మిషన్ విధానము ఉన్నప్పటికీ ఉత్తర తెలంగాణ విద్యార్థులకు ఒక మంచి ఎంపికగా ఈకరీంనగర్ ఉండేది. కానీ మేనేజ్మెంట్ అనాలోచిత కారణంగా మల్టీ జోన్ వన్ నందు బాలురకు నేడు సివోఈ విద్యా విధానము దూరమైంది. గౌలిదొడ్డిలో బాలికలకు మరియు బాలురకు వేరువేరుగా కళాశాలలో ఉన్నట్లుగా ఇక్కడ కూడా, కరీంనగర్లో వేరువేరుగా పెట్టినట్లయితే నాలెడ్జ్ షేరింగ్ అనేది జరుగుతుంది మీరు గమనించిన సమస్యలకు పరిష్కారం దొరికినట్లె అందరికీ న్యాయం జరుగుతుంది. కరీంనగర్ లోని చింతకుంటను బాలికల కోసం మరియు ప్రస్తుత సివోఈ కరీంనగర్ నీ బాలుర కోసము నడిపినట్లయితే అందరికి న్యాయం జరుగుతుందని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని అల్గునూర్ సివోఈ అలానే కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏఐఎస్ఎఫ్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ భూములను కాపాడండి



**♦బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**

మందమర్రి నేటిధాత్రి

ప్రభుత్వ భూములను కాపాడాలని అంటూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గారికి వినతి పత్రం సమర్పించిన బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. చెన్నూర్ నియోజకవర్గం లోని మందమర్రి మండలం లో మందమర్రి శివారు సర్వేనెంబర్ 364 ఎకరం 30 గుంటలు, మందమర్రి మండలం అదిల్ పేట్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్ర చెరువు అభివృద్ధి కోసం, రైతుల వద్ద నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమి పై అధికారులకు, వినతి చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను కాపాడకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.

# సుందరయ్య నగర్ లో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు



సిరిసిల్ల, (నేటిధాత్రి)

సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని పుచ్చలపల్లి సుందరయ్య గారి 40 వర్ధంతి సందర్భంగా సుందరయ్య నగర్ పుర ప్రముఖులు, ప్రజలు పార్టీలకు అతీతంగా పాల్గొని వారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యూనిస్టు లీడర్ గా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటంలో ఒకరైన మహోన్నతమైన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య,14 ఏళ్ల వయసులోనే గాంధీ గారు ఇచ్చిన పిలుపుమేరకు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా ఉప్పు సత్యాగ్రహ దీక్షలో పాల్గొనడం జరిగిందన్నారు. 1913లో మే ఒకటో తారీఖున నెల్లూరు జిల్లాలో జన్మించడం జరిగిందన్నారు. 1952లో పార్లమెంట్ సభ్యుడిగా, 1956లో గన్నవరం ఎమ్మెల్యేగా గెలుపొంది అటు పార్లమెంటులో ఇటు అసెంబ్లీలో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు సుందరయ్య అని తెలిపారు. పార్లమెంటుకు ఒక సామాన్య కార్యకర్తగా సైకిల్ పై వెళ్ళిన ఘనత సుందరయ్యకే దక్కుతుందని అన్నారు. అటు తన సమస్యలపైనే కాకుండా సమాజంలో ఉన్న అంటరానితనాన్ని పారా తోలడానికి ఎంతగానో కృషి చేసిన వ్యక్తి సుందరయ్య గారేనని అన్నారు. సిరిసిల్ల పట్టణంలో కార్మిక క్షేత్రాన్ని సుందరయ్య నగర్ గా నామకరణ చేసుకోవడం మాకు గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు దుబాల వెంకటేశం,బత్తుల రమేష్, సుంచు ప్రకాష్, రావెల్లి రమేష్,గాలిపెల్లి సురేష్, కట్ల సతీష్, బొజ్జ శ్రీనివాస్,లింగంపల్లి దేవయ్య,మార్గం లక్ష్మణ్,సూరం వినయ్,ఆడెపు సత్తయ్య, ఆడెపు సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

# వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని వరి ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేయాలి

- ●భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి
- ●ప్రతి కళ్ళం ప్రారంభోత్సవ సమయములో 40 కేజీల 600 గ్రాములు మాత్రమే పెట్టాలి ఎమ్మెల్యే చెప్పారు
- ●మాటలకు చేతులకు సంబంధం లేకుండా ఒక్క బస్తకు రెండు మూడు కిలోల వడ్లు కటింగ్ అవుతున్నాయి
- ●గత ప్రభుత్వం చేసిన తప్పుని ఈ ప్రభుత్వం కూడా చేస్తున్నారు
- ●మిల్లర్లు పాలకులు చేసే మోసం వల్ల ఒక ఎకరం పంట వేసిన రైతు 4500 వరకు నష్టపోతున్నడు

గణపురం నేటిధాత్రి



గణపురం మండల కేంద్రంలో ఉన్నటువంటి ఐకెపి సెంటర్ల లో ఉన్న వరి ధాన్యాన్ని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి ధర్మ సమాజ్ పార్టీ గణపురం మండలాధ్యక్షుడు కుర్రి స్వామినాదన్ గార్లు పరిశీలించడం జరిగింది రైతులకు శాశ్వతమైన సిమెంట్ కల్లాలు లేక అకాల వర్షాలకు వడ్లు తడుస్తున్నాయి రైతులు బాధపడుతున్నారు ప్రతి గ్రామంలో పంట దిగుబడి నీ దృష్టిలో పెట్టుకొని మూడు నుంచి ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి కాంక్రీట్ సీసీ కల్లాలను నిర్మాణం చేయాలి వేలకోట్ల రూపాయలు వృధా చేస్తున్నారు కల్లాల నిర్మాణం గురించి పట్టించుకోవడం లేదు ఇలానే చేస్తే వచ్చే ఐదు సంవత్సరాల్లో రైతులందరూ రోడ్లమీద వడ్లు ఎండ పోసుకోవలసిన పరిస్థితి వస్తుంది ప్రతి కళ్ళం ప్రారంభోత్సవ సమయంలో 40 కేజీల 600 గ్రాములు మాత్రమే పెటాలని ఎమ్మెల్యే చెప్పారు మాటలకు చేతలకు సంబంధం లేకుండా ఒక బస్థకు 2,3 కిలోల వడ్లు కటింగ్ అవుతున్నాయి ఇది వాస్తవం గత ప్రభుత్వం చేసిన తప్పుని ఈ ప్రభుత్వం కూడా చేస్తున్నారు మిల్లర్లు పాలకులు చేసే మోసం వల్ల ఒక ఎకరం పంట వేసిన రైతు 4500 వరకు నష్టపోతున్నాడు అయినా దీన్ని ప్రజా పాలన అంటున్నారు ప్రజలను దోపిడీ చేసే పాలన ప్రజాపాలన ఎట్లా అవుతుంది వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలి. అలాగే అధికారాన్ని అండగా చేసుకొని బుర్రకాయల గూడెం నగరంపల్లి గ్రామాల్లో జరిగిన అవకతవకలపై వార్తాపత్రికల్లో వచ్చిన కథనాలపై చర్యలు తీసుకోవాలి. తీసుకోకపోతే ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



సిరిసిల్ల, (నేటిధాత్రి)

జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ పై సోమవారం సంబంధిత అధికారులతో మినీ సమావేశ మందిరంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించుటకు కట్టుదిటమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.జిల్లాలో మే, 22 నుంచి మే 29, 2025 వరకు ఇంటర్ తియరీ పరీక్షలు,జూన్ 03 నుండి 12 వరకు (ప్రాక్టికల్) ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తామని, దీనికి తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ఉ. 9.00 నుండి మ.12.00 వరకు రెండవ సంవత్సరం మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు పరీక్షలు జరుగుతాయని, మొదటి సం.2385 రొండవ సం.1478 మొత్తం 3863 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఇందుకు గాను 13 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం పరీక్షల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పరిక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్ధులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలని, ప్రతి కేంద్రం వద్ద ఏ.ఎన్.ఎం స్థాయిలో వైద్య సిబ్బంది, ఓ.అర్.ఎస్. ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నపత్రాలను నిల్వ జేయుటకు పోలిస్ స్టేషనలో తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నపత్రాలకు పోలిసు బందోబస్తు కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించాలని,పరీక్ష కేంద్రాల వద్ద తప్పనిసరిగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, సెంటర్లలో మాస్ కాపీయింగ్ మరియు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలకు విద్యార్థులకు ఒత్తిడి లేకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. జిల్లాలో పరీక్షలు నిర్వహించే పరీక్షలకు ప్రశ్న పత్రాలను పోలిసు వారి బందోబస్తు వుంచి తీసుకొని వెళ్లాలని, జిల్లాలోని రెవెన్యూ శాఖ నుండి పరీక్షా కేంద్రాలకు ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసి పరీక్ష జరుగుతున్న తీరు పై నిఘా వుంచాలని , 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీరు, ఫ్యాన్లు, లైట్లు సరి అయిన విదంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని , వెలుతురు వుండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్ చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్భందిగా చేపట్టాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. అదనపు ఎస్పీ చంద్రయ్య ,ఆర్డీవోలు రాధాబాయి వెంకటేశ్వరావు,జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్ , విద్యా, వైద్య,ఫైర్, ఆర్.టి.సి, పోస్టల్ శాఖల అధికారులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# భూభారతి చట్టం ప్రకారం అసైన్డ్, ఇండ్ల స్థలాలకు హక్కులు కల్పించాలి

**●రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి**




నల్లగొండ జిల్లా, నేటి దాత్రి: భూభారతి చట్టం ప్రకారం అసైన్డ్, ఇండ్ల స్థలాలకు హక్కులు కల్పించాలని రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. సోమవారం గట్టుప్పల మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సు రైతు సంఘం జిల్లా నాయకులు చాపల మారయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాదా బైనమాలకు ఇచ్చిన గడువు డిసెంబర్ 2023 వరకు పొడిగించాలని, భూభారతి రూల్స్ ప్రకారం షెడ్యూలు బి లో చెప్పినట్లు వారసత్వ పట్టాలకు ఎలాంటి ఫీజులు వసూలు చేయరాదని ఆయన అన్నారు. అలాగు పార్ట్-2 కింద 18 లక్షల 48 వేల ఎకరాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గ్రామస్థాయిలో రెవిన్యూ ఆఫీసర్లను నియమించి, వాస్తవ భూమిసాగుదారుల పేర్లు రికార్డులో నమోదు చేయాలని ఆయన అన్నారు. రెవిన్యూ వ్యవస్థలను త్వరితగతిన పునరుద్ధరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. రైతాంగం పోరాటాలు, ఆందోళనలు జరుపుతున్న భూ సమస్యల మాత్రం పరిష్కారం కావడం లేదని ఆయన అన్నారు. స్వాతంత్రం పూర్వం నుండి నేటికీ సమగ్ర భూ సర్వే జరగకుండా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరకడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధరణిని, భూభారతిని, దాని నిబంధనల్ని లోతుగా విశ్లేషిస్తే ఇంకా చాలా మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గట్టుపల మండలంలో ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం పల్లె పనాల పేరుతో ఆక్రమించుకుంది. ఆ ఇండ్ల స్థలాలను పాత పట్టాదారులకే ఇవ్వాలని, ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున మంజూరు చేయాలని ఆయన అన్నారు. గట్టుప్పల మండలంలో రైతులను ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి త్వరితగతిన రెవెన్యూ సిబ్బందిని కేటాయించాలని ఆయన అన్నారు. భూ భారతి లోను లోపాలను కూడా సరి చేయాలని ఆయన అన్నారు. ధరణిలో ఉన్న లోపాలను అధిగమించామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ,రైతు సంఘం జిల్లా నాయకులు చాపల మారయ్య, కర్నాటి మల్లేశం, సాగర్ల మల్లేష్, జెర్రిపోతుల ధనుంజయ, మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, కర్నాటి సుధాకర్, పగిళ్ల శ్రీనివాస్, వేముల లింగస్వామి,కర్నాటి వెంకటేశం, పగిళ్ల యాదయ్య,పెద్దగాని నరసింహ, ముసుకు బుచ్చిరెడ్డి, పబ్బు మారయ్య, బండారి కృష్ణయ్య,ఈరటి వెంకటయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నేడు హనుమాన్ మాల ధారణ వేసిన స్వాములకు బిక్ష అన్నప్రసాదం

**▶▶బోనాల ఉమా రాజమౌళి రిటైర్డ్ ఉపాధ్యాయులు**

గణపురం నేటిధాత్రి

గణపురం మండల కేంద్రంలో దక్షిణ ముఖ హనుమాన్ టెంపుల్ చెరువు కట్ట వద్ద భిక్ష అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది గ్రామంలోని హనుమాన్ భక్తులందరూ గ్రామస్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించగలరని వారు కోరారు సమయం: మధ్యాహ్నం 2:00 గంటలకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజమౌళి అన్నారు



# కోటగుళ్లలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ దంపతుల పూజలు

**➤గోశాల నిర్వహణకు రూ. 56వేల వితరణ**

గణపురం నేటిధాత్రి



గణపురం మండల కేంద్రంలో కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోదూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం గోశాల నిర్వహణలో భాగంగా పనిచేస్తున్న పానిగంటి గణేష్ కు వేతనం కింద రూ 56 వేలను అందజేశారు. ఈ సందర్భంగా గోశాల గోమాతలకు నవీన్ కుమార్ సుమతి దంపతులు పండ్లను అందజేశారు. అనంతరం డాక్టర్ దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గోశాల నిర్వహణకు వేతనాన్ని అందజేసిన నవీన్ కుమార్ సుమతి దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# మరిపెడ నూతన తాసిల్దారుగా కృష్ణవేణి




మరిపెడ, నేటిధాత్రి:

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల నూతన తాసిల్దారుగా కృష్ణవేణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన సైదులు ఖమ్మం జిల్లా కు బదిలీపై వెళ్లారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రైతుల భూముల కు సంబంధించిన విషయాలు, మరియు రెవిన్యూ కు సంబంధించిన విషయాలు, ఇతర సమస్యల గురించి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

# నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

**➤మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి**



**నిజాంపేట: నేటిధాత్రి** రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో విత్తన డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విత్తనాలను విక్రయించిన రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలనీ, స్టాక్ బోర్డులను షాపులలో ప్రదర్శించాలని సూచించడం జరిగిందన్నారు. రోజువారి క్రయ, విక్రయాలను రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 30 క్వింటల్ల వరి విత్తనలు స్వాధీనం మండలంలోని కల్వకుంట గ్రామంలో ఆదివారం గుర్తింపు లేని ప్రదేశంలో ఉంచిన 30 క్వింటల్ల వరి విత్తనాలను స్వాధీన పరుచుకుని నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామానికి చెందిన రైన్బో అగ్రిటెడ్ సీడ్స్ కు సంబంధించిన మోహన్ అనే డీలర్ పై చట్టపరమైన చర్యలకు సిఫారసు చేయడం జరిగిందన్నారు.

# పుకార్లు పుట్టిస్తున్న పుణ్యాత్ములు



తంగళ్ళపల్లి నేటిధాత్రి

తంగళ్ళపల్లి.. పనిచేసే వారికే పట్టం కట్టండి. మండలంలో ఎవరికిచ్చిన పార్టీకి అతీతంగా కార్యకర్తగా పనిచేసాను. మండలంలో. త్వరలో రానున్న తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుల పదవులపై మండలంలో కొందరు నాయకులు పార్టీ ఏదైనా సరే పనికట్టుకొని అవసరమైన ఆరోపణలు చేస్తూ పార్టీకి భంగం కలిగించే విధంగా ప్రయత్నిసున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా . తంగళ్ళపల్లి మండల అధ్యక్ష స్థానంపై ఎందరిదో కనుపడిందని. అధికారం ఉంది కదా అని ప్రచారం చేస్తున్న నాయకులు ఇదే విషయమై.ముందుకు రాకపోగా పేరు చెప్పుకో పోగా తెరవెనక రాజకీయాలు నడిపిస్తున్నారని జగమెరిగిన సత్యం. ఇంతకముందు కొన్ని సంవత్సరాలుగా పార్టీ అధ్యక్షుడిగా పార్టీకి సేవకుడిగా ఉన్న వ్యక్తి ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా అరెస్టులకు వెనుకాడకుండా జైలు జీవితం గడిపి. ఒకప్పుడు.అధికార పార్టీకి భయపడకుండా వెనుకాడకుండా మండలంలోని ప్రజలకు అనుకూలంగా పనిచేస్తూ. అధికార పార్టీ చేస్తున్న పనులకు వ్యతిరేకంగా పోరాడుతూ పలుసమస్యలు ఎదుర్కొంటూ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని. మండలంలో కాంగ్రెస్ పార్టీని ఏకతాటిపై నిలిచిన. మండల పార్టీ అధ్యక్షుడు నాయకుడు. అని అటువంటి నాయకుడిపై దొంగ మాయ మాటలు చెప్పి పబ్లిక్ పరంగా అతనిపై వ్యతిరేకత. తమకు అనుకూలంగా ఉన్న. పత్రికలలో. వ్యతిరేకత వార్తలు పెడుతూ మండలంలో. ప్రజలకు ఏదో జరుగుతుంది అనే సంకేతాలు పంపిస్తున్నారని. ముసుకు రాజకీయాలు . కార్య పాలు చేస్తున్నారని అందరికీ తెలుసునని. అటువంటి నాయకులు. ముందుకు రావడానికి ఎందుకు వెనుకాడుతున్నారని తెరవెనక రాజకీయాలు మానుకోవాలని. నీతిగా పనిచేసే వారికే పట్టం కట్టించాల్సిన బాధ్యత సంబంధిత నాయకుల పై ఉందని దీనిపై సమగ్రంగా ఆలోచించాలని. అలాగే మండలంలో ఎటువంటి సమస్య వచ్చినా తాను ఉన్నానంటూ ముందుండే నాయకుడు కావాలని . ఒకవేళ అధిష్టానం నిర్ణయించి సదురు ఉన్న అధ్యక్షుడిని జిల్లా స్థాయిలో కానీ రాష్ట్ర స్థాయిలో గాని తీసుకువెళ్తే ఇక్కడ ఉన్న సామాన్య యువ నాయకుడు పార్టీకి పనిచేసే నాయకుడు కావాలని అలాంటి సమయంలో. పనిచేసే నాయకునికే పట్టం కట్టాలని మెజార్టీ కార్యకర్తలు నాయకులు కార్యకర్తలుకోరుకుంటున్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందు ఉండే నాయకుడు కావాలని ఇంతకుముందు పని చేసే నాయకుడు. అటువంటి సందర్భంలో చాలా సందర్భాల్లో మమ్మల్ని ఆదుకున్నారని ఇంతకముందు అధికార పార్టీ నాయకులు మామీద కేసులు పెట్టిన అరెస్టుకు ప్రయత్నాలు కేసులు పెట్టిన మాకు అండగా నిలిచిన ఏకక నాయకుడు మండల అధ్యక్షుడు అని. జిల్లా నాయకత్వంతో పాటు రాష్ట్ర నాయకత్వం లో మంచి పేరున్న నాయకుడు మన మండల అధ్యక్షుడు ప్రవీణ్ అని. అధిష్టానం ఆలోచన చేసి మండల అధ్యక్ష.పదవిని. ఎస్సీ. ఎస్టీ. బీసీ .మైనార్టీ. పార్టీలో పనిచేసిన నాయకులకు ఎవరికిచ్చిన పార్టీ అధిష్టాన నాయకత్వం ఆలోచన చేసి పార్టీకి పనిచేసే నాయకుని కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా మండల ప్రజలు అనుకుంటున్నారు అలాగే. మండల అధ్యక్ష పదవిపై . ఆరోపణ చేస్తున్న సదరు నాయకులు తెరమీద కొచ్చి తమ పేరు చెప్పి మాట్లాడాలని తెరవెనుక రాజకీయాలు మానుకోవాలని ఇకనైనా ప్రజలకు మంచి చేయాలి తప్ప మంచి చేస్తున్న నాయకులను ఓర్వలేక అనవసర ఆరోపణ చేయడం మానుకోవాలని రాజకీయం చేయవద్దని ఈ సందర్భంగా మండల ప్రజలు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు . కోరుతున్నారు

# భారతదేశంలో గృహ హింస

## మారుతున్న సమాజంలో నిత్య సమస్య





ఇప్పటి ఆధునిక సమాజంలో మహిళలు విద్య, ఉద్యోగం,అంతరిక్షం,రక్షణ,సినీ,పత్రిక,రాజకీయాలు మొదలైన అనేక రంగాల్లో రాణిస్తూ సఫలమవుతున్నారు.

ఒకవైపు మహిళా శక్తికి ప్రతీకగా, మహిళా సమానత్వానికి బలమైన సంకేతంలా దేశ అధ్యక్షురాలి సారధ్యంలో భారతదేశం ఐదవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ప్రపంచంలో అగ్ర స్థానంలో నిలిచే దిశగా వేగంగా ప్రయాణిస్తోంది.

భవిష్యత్ ప్రపంచాన్ని మలచే శక్తిగా భారతీయ మేధస్సు ఎదుగుతోంది.

ప్రపంచంలో 10లో 4 టాప్ టెక్ కంపెనీలకు భారతీయులు సీఈఓలుగా ఉండడం దేశానికి గర్వకారణం."తామరపత్రంలో నీటిబిందువుల్లా" ప్రపంచ రంగంలో వెలిగే భారతీయులుగా ఉన్నప్పటికీ మరోవైపు,

గృహ హింస అనే మృగాన్ని చాలామంది రోజూ ఎదుర్కొంటున్నారు. ఇది గ్రామాలా లేక, పట్టణాలా అనే తేడా లేకుండా అన్ని వర్గాల్లోనూ ఉన్న సమస్యగా నిలిచింది. అయితే అటువంటి హింస యొక్క సంఘటనలు మరియు తీవ్రత కాలానుగుణంగా మారుతూ వస్తున్నాయి.

### గత కొన్నేళ్లలో గృహ హింస స్థితి

కోవిడ్-19 మహమ్మారి సమయంలో లాక్‌డౌన్‌లలో మహిళలపై గృహ హింస తీవ్రమైంది. 2020-2022 మధ్య, "జాతీయ మహిళా కమిషన్ (NCW) కి వచ్చిన ఫిర్యాదులలో గృహ హింసకు సంబంధించినవి అత్యధికంగా నమోదయ్యాయి. ఇంట్లో ఉన్న భద్రతగల వాతావరణం, కొందరిలో నరకంగా మారిందని నిజాలు చెబుతున్నాయి.

### డిజిటల్ హింస – కొత్త ముప్పు

ఇటీవల కాలంలో సైబర్ నియంత్రణ, మొబైల్ ట్రాకింగ్, సోషల్ మీడియాలో అవమానాలు వంటి డిజిటల్ హింసలు కూడా పెరుగుతున్నాయి. ఇది ముఖ్యంగా యువతలో గమనించదగ్గ విషయం. మహిళలను ఆన్‌లైన్‌లో వేధించడం కూడా ఇప్పుడు గృహ హింస పరిధిలోకే వస్తోంది. 5G, 6G టెక్నాలజీలో అభివృద్ధి చెందుతున్న కానీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ఆధారంగా మహిళలను వేధించటం, వారి మనోభావాలను కించపరిచే విధంగా పోస్ట్‌లు పెట్టడం, వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలను నేటికి చూస్తున్నాము.




### చట్టపరంగా రక్షణ, కానీ

గృహ హింస నిరోధక చట్టం 2005 (PWDVA) మరియు భారత దండన చట్టం (%ఖ్రాజ% సెక్షన్లు 498%ూ, 304దీ%) వంటి చట్టాలు ఉన్నా, అమలులో వీటి ప్రభావం సమంజసం కాదు. పోలీసుల అజాగ్రత్త, కుటుంబ ఒత్తిళ్లు, న్యాయ వ్యవస్థలో ఆలస్యం – ఇవన్నీ బాధితుల న్యాయాన్ని ఆలస్యం చేస్తున్నాయి.

### జాతీయ మహిళా కమిషన (NCW) – భారత మహిళలకు రక్షణగల అడ్డుగోడ.

భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశంగా మహిళలకు సమాన హక్కులను ప్రకటించినా, నిత్యం వారు ఎదుర్కొంటున్న లైంగిక వివక్ష, హింస, అసమానత్వం వంటి సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో, మహిళల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం కోసం ఏర్పడిన ముఖ్యమైన సంస్థ జాతీయ మహిళా కమిషన్ (National Commission for Women - NCW). జాతీయ మహిళా కమిషన్ అనేది భారత మహిళలకి ఓ శక్తిమంతమైన వేదిక. ఇది న్యాయం కోసం పోరాడే ఆయుధం. కానీ దీనిని మరింత బలంగా మార్చాల్సిన అవసరం ఉంది – చట్టబద్ధ అధికారాలు, సత్వర స్పందన, రాష్ట్ర స్థాయి కమిషన్ల సమన్వయం ఇవి మరింత మెరుగైన భవిష్యత్తు కోసం కీలకం. మహిళల కోసం వారి హక్కుల కోసం పోరాడే ఒక కమిషన్ ఉంది అని, అవగాహన లేని మహిళలు నేటికి గ్రామాల్లో నివాసిస్తున్నారు. మహిళలు అభివృద్ధి చెందాలంటే, ముందు వారి హక్కులు భద్రమవ్వాలి. NCW అందుకు మార్గదర్శి కావాలి.




భారతదేశంలో గృహ హింసపై జాతీయ మహిళా కమిషన్ (NCW) 2024 సంవత్సరానికి సంబంధించిన తాజా నివేదిక ప్రకారం, గృహ హింస కేసులు 2024లో 25,743 మొత్తం ఫిర్యాదులలో 6,237 (24%) నమోదయ్యాయి.

" గౌరవంగా జీవించు హక్కు" సంబంధిత కేసులు: 8,540 కేసులు (28) కోవిడ్-19 మహమ్మారి ముందు ఉన్న స్థాయిల కంటే ఇంకా ఎక్కువగా ఉంది. అయితే అధికారకంగా వచ్చిన కేసులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటే మొత్తం 25,743. కాని ఫిర్యాదులు ఇవ్వటానికి ముందు రాని మహిళలు ఎంత మంది అనేది ఊహాతీతం.

### గృహ హింస కేసులు రాష్ట్రల వారీగా విశ్లేషణ

2024లో గృహ హింసకు సంబంధించిన కేసులలో అత్యధిక సంఖ్య ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి నమోదయ్యాయి. ఈ రాష్ట్రం మొత్తం ఫిర్యాదులలో 54% (13,868) వాటా కలిగి ఉంది, తర్వతి స్థానాలుగా దేశ రాజధాని అయిన ఢిల్లీ, ఆర్థిక రాజధాని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బీహార్, హర్యానా మొదలైన రాష్ట్రాలు ఉన్నాయి.

-దేశరాజకీయ రంగాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఉత్తర భారతం నుంచి ఎక్కువ కేసులు రావటం గమనార్హం.

-తాజగా లాన్సెట్ జర్నల్ ప్రకారం దేశంలో 18 ఎల్లు నిండని బాలికలు 30% మంది లైంగిక వేధింపులకు గురవుతున్నారు ప్రపంచవ్యాప్తంగా చూస్తే ప్రతి ఐదుగురు బాలికల్లో ఒకరు లైంగిక వేధింపుల భారిన పడ్డారు.

-ఫలితంగా బాధితులు భవిష్యత్తులో మానసిక రుగ్మతలతో సతమతమవుతారని పరిశోధకులు పేర్కొన్నారు.దీనిద్వార పరిస్థితి ఎంత తీవ్రంగా వుందో అర్ధం చేసుకోవచ్చు.

-భారతదేశం 2023 సంవత్సారానికి గాను లింగ అసమానత సూచికలో (GII) 102వ స్థానంలో నిలిచింది,

-భారతదేశం GIIలో మెరుగుపడుతున్నప్పటికీ, పూర్తి లింగ సమానత్వం సాధించడానికి ఇంకా సమయం పడుతుంది. ప్రస్తుతం, ప్రపంచవ్యాప్తంగా లింగ సమానత్వం సాధించడానికి సుమారు 132 సంవత్సరాలు పడుతుందని అంచనా. సారాంశంగా, భారతదేశం GII లో పురోగతి సాధించినప్పటికీ, మరింత సమానమైన సమాజం కోసం కృషి కొనసాగించాలి

-భారతదేశం ఈ మార్గంలో మరింత వేగంగా ముందుకు పోవడానికి ప్రభుత్వ విధానాలు, సామాజిక మార్పులు మరియు మహిళల శక్తివంతతకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం.

### ముఖ్యమైన కార్యక్రమాలు

She-Box' పోర్టల్ ఉ కార్యాలయాలలో లైంగిక వేధింపులపై ఆన్‌లైన్ ఫిర్యాదుల కోసం.

-గృహ హింస అవగాహనా మాసం – సమాజానికి అవసరమైన సందేశం:

-ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలను గృహ హింస అవగాహనా మాసంగా (Domestic Violence Awareness Month) పాటిస్తారు. ఈ మాసం గృహ హింస బాధితుల పట్ల మద్దతు చూపడమే కాకుండా, సామాజికంగా ఈ సమస్యపై అవగాహన పెంచడాన్ని లక్ష్యంగా పెట్టుకుంటుంది.

-»112 India అప్లికేషన్, వన్ స్టాప్ సెంటర్స్ (OSC), మహిళా హెల్ప్‌లైన్లు (181, 1091) నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్ - 011-26942369 ద్వారా కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తోంది.

-గృహ హింస కేసులను నివేదించడానికì NCW 2020 లో 7217735372 అనే వాట్సాప్ నంబర్‌ను కూడా ప్రారంభించింది.

- Parivarik Mahila Lok Adalat- కుటుంబ సమస్యలపై తక్షణ పరిష్కారానికి మహిళా లోక్ అదాలత్‌లు.

- Digital Shakti- యువతిలో డిజిటల్ అవగాహన పెంపొందించేందుకు ప్రారంభించిన ప్రచారం. చట్టాలు ఉన్నప్పటికీ, అవగాహన, సానుభూతి, స్పందన ఇవే నిజమైన మార్పును తీసుకురాగలవు.

-మహిళలకు శాసనసభలు మరియు లోక్‌సభలో 33% రిజర్వేషన్ కల్పించే చట్టం – నారీ శక్తి వందన్ అధినియం.

ఈ చట్టం ద్వారా రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడం, సమానత్వాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

-మహిళల రాజకీయ హక్కులకు ఇది ఒక సానుకూల శుభారంభం. చట్టం అమలులో స్పష్టత, వేగం ఉంటే, భారత రాజకీయం నిజంగా లింగ సమానత్వం వైపు అడుగులు వేస్తుందనే నమ్మకం ఉంది.

### ముగింపు

-ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ముగ్గురు స్త్రీలలో కనీసం ఒకరు ఆమె జీవితకాలంలో సాధారణంగా ఆమెకు తెలిసిన వారితో కొట్టబడ్డారు, లైంగికంగా బలవంతం చేయబడ్డారు లేదా వేధింపులకు గురయ్యారు.

-ఇవన్ని చూస్తుంటే, గృహ హింస ఒక వ్యక్తిగత సమస్య కాదు – ఇది ఒక సామాజిక మహమ్మారి. ఇది వయస్సు, జాతి, కుల, మతాలతో సంబంధం లేకుండా ఎవరినైనా ప్రభావితం చేయగలదు.మహిళలకు మాత్రమే కాదు, మానవత్వానికి ఇది మచ్చ. మహిళలకు సామాజిక మద్దతు, ఆర్థిక స్వావలంబన, సైకాలజికల్ కౌన్సెలింగ్ అత్యంత కీలకమైన అంశాలు.

-మహిళలు కేవలం గృహాలలో మాత్రమే హింస, వివక్షలను ఎదుర్కుంటున్నారు అనుకుంటే అది మన పొరపాటు . నేటికి మహిళలు అడుగడుగునా వివక్షతను ఎదుర్కుంటున్నారు.

-ఉద్యోగాలలో, శిక్షణా కేంద్రాలలో, విద్యాసంస్థల్లో మహిళలపై జరిగే వేధింపులను విచారించడం. నైతిక, ఆర్థిక, సామాజిక హక్కులపై అవగాహన కల్పించడం.శిక్షణా కార్యక్రమాలు, సమావేశాలు, ప్రచారాలు నిర్వహించడం.

-మహిళల ఆత్మగౌరవం కంటె కుటుంబ గౌరవ మర్యాదలు ప్రాముఖ్యతలుగా భావించి హింస, వివక్ష, దాడులను సైతం భరిస్తున్నారు, గృహ హింసను పూర్తిగా నివారించేందుకు సమాజం, కుటుంబం, మరియు ప్రభుత్వాల సమన్వయంతో కృషి అవసరం.



పూజ పొత్తూరి
జెఎన్‌టియుహెచ్ - హైదరాబాద్

---



# స్నేహం.....

డబ్బు, హోదా, ఇవి మాత్రమే చూసి స్నేహం చేస్తున్న రోజులివి... సొంత మనుషులే, అవసరమైతే ఒకలా.. అవసరం తీరిపోతే ఇంకోలా,... అవసరానికే బంధుత్వాలు, పరిచయాలు కొనసాగిస్తున్న రోజులివి.. డబ్బుతో చేసేది మాత్రమే సాయం కాదు,.. కష్టంలో ఉన్నప్పుడు నేనున్నాను అనే భరోసా.. బాధలో ఉన్నప్పుడు నేనున్నాను అనే ధైర్యం.. సమస్యలలో ఉన్నప్పుడు నేనున్నాను అనే మాట సాయం.. కుంగిపోయి ఉన్నప్పుడు నేనున్నాను అనే నమ్మకం.. ఇవన్నీ కూడా సాయం కిందకే వస్తాయి... పైన చెప్పినవన్నీ మాకు వీలైనంతలో మేం చేస్తున్నవే...

కాకపోతే కొందరు అవసరం తీరిపోయాక మేమెవరో కూడా తెలియనట్లు ప్రవర్తించడమే హాస్యాస్పదంగా ఉంటుంది.. కొన్ని బంధాలు, కొన్ని పరిచయాలు, కొన్ని స్నేహాలు,తగిలించుకోలేము... వదిలించుకోలేము.. భరించడం తప్ప.. అదృష్టం అంటే కోట్ల రూపాయలు డబ్బు, విలువైన పరిచయాలు, మాత్రమే కాదు... విలువలు పాటించే మనుషులను, స్నేహితులుగా కలిగి ఉండటం... అలాంటి స్నేహితులు ఉన్న వ్యక్తిగా నిజంగానే నేను చాలా అదృష్టవంతుడను..



గంగరాజు కందికొండ
స్టాఫ్ రిపోర్టర్. వరంగల్

---

# మంచిని పెంచుకోవాలి !

( ఆధ్యాత్మిక చింతన )



**తిరుమల,నేటిధాత్రి:**

సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసినవాడు శాంతి పొందుతాడని శ్రీకృష్ణ ఉవాచ. ' ఎందుకంటే ఈ భూమండలం మీదున్న ప్రాణకోటితోనే మన జీవనం పెనవేసుకుని ఉంది.అలాగా తోటివారిని గౌరవిస్తూ వారితో కలసిమెలసి బతకడం నేర్చుకోవాలి. నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలోఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది- అహం తప్ప! బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది ఆర్ద్రమైన సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం సాధించినవారికి- ఒక్క అభినందన, మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి. సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే- మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష!శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది తమమీద పడుతుందని అనుమానించినవారు బయటే ఉండిపోయి, ఇంద్రుడు సృష్టించిన రాళ్లవాన బారినపడ్డారు. కృష్ణభక్తులకు నమ్మకమే శ్రీరామరక్ష అయింది. విశ్వాసాన్ని మనిషి ఇతరుల నుంచి సాధించుకోగలగాలి.

---

# రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి



**వర్ధన్నపేట,నేటిధాత్రి:**

రైతులు భూసారం పెంచుకోవడం కోసం అందించే పచ్చి రొట్టె విత్తనాలను గత సంవత్సరం 30 కిలోల బ్యాగును 1200 రూపాయలు అందించిన ప్రభుత్వం ఇప్పుడు 2130 రూపాయలకు అందిస్తూ 50 శాతం సబ్సిడీ అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం ఏ రకంగా సమంజసం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యవసాయ శాఖ మంత్రిని ప్రశ్నించారు. గత సంవత్సరం అందిన ధర కంటే రెండు రేట్లు ధర పెంచి వాటిని రైతులకు అందిస్తూ సబ్సిడీ కింద జీలుగు విత్తనాలు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏ విధంగా సహాయం చేస్తుందో చెప్పాలని అడిగారు. రైతులను మోసం చేస్తూ సబ్సిడీ అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ ఉన్నదరను పెంచి దాన్ని సబ్సిడీ కింద అందిస్తున్నామని కంపెనీలకు లాభం చేయడం వల్ల మంత్రులు కమిషన్లు తీసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఇటీవల ఓ మంత్రి మాట్లాడుతూ కమిషన్ తీసుకొనే మా మంత్రులు ఫైల్ మీద సంతకం చేస్తారని నేను మాత్రం తీసుకోనని బాహాటంగా చెప్పిన విషయం రాష్ట్ర ప్రజలందరూ గమనించారు ఇప్పుడు వ్యవసాయ శాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రి కమిషన్లు తీసుకొని జీలుగు విత్తనాల మీద ధర పెంచి కమిషన్ తీసుకుంటున్నారా రైతులను ఆదుకోవడం పోయి నష్టపరచడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తుందని ఇప్పటికైనా రైతుల బాధలను పట్టించుకోని రైతులకు లాభం చేకూరే విధంగా ప్రభుత్వం పని చేయాలని లేదంటే రైతుల తరఫున భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.

---

# ఇల్లంద ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో జీలుగ విత్తనాల పంపిణీ

- పచ్చిరొట్ట ఎరువుగా జీలుగ విత్తనాలను వాడుకొని భూమి సారాన్ని పెంచుకోవాలి
- రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోని పంట దిగుబడిని పెంచుకోవాలి
- ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం

**వర్ధన్నపేట,నేటిధాత్రి:**

మండలంలోని ఇల్లంద గ్రామములో అగ్రో రైతు సేవ కేంద్రములో మోటపోతుల శ్రీనివాస్ షాప్ లో పచ్చిరొట్ట ఎరువు జిలుగ విత్తనాల పంపిణీని సోమవారం రోజున వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ,పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం లాంచనంగా ప్రారంభించారు.

అనంతరం ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య ,పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్య,,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం లు విలేఖర్లతో మాట్లాడుతూ...ఈ వానకాలం 2025-26 పంట సీజన్‌కు గాను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగించే జీలుగు విత్తనాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 50% సబ్సిడీతో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వానకాలం పంట సీజన్ కు పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగించే జీలుగు విత్తనాలు రైతులకు పంపిణీ చేయడానికి మండలంలోని అన్ని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

పచ్చిరొట్ట ఎరువుగా జీలుగు విత్తనాలు ఉపయోగించడం ద్వారా భూమి సారవంతమవుతుంది.పచ్చిరొట్ట ఎరువుగా జీలుగు విత్తనాలు ఉపయోగించడం వలన జీలుగు విత్తనాలు భూమికి నత్రజని మరియు ఇతర పోషకాలను అందిస్తాయి.తద్వారా పంట దిగుబడిని కూడా పెంచుతాయి కాబట్టి జీలుగు విత్తనాలు వాడడం ద్వారా భూమి యొక్క ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు



రసాయనిక ఎరువుల అవసరాన్ని తగ్గిస్తాయి. 50% సబ్సిడీ తర్వాత 30 కిలోల బ్యాగు ధర రైతుకు రూ.2138/- అవుతుంది, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. రెండున్నర ఎకరాల వరకూ వరి సాగు చేసే రైతులకు ఒక్క బ్యాగు జీలుగు విత్తనాలు, ఆపైన సాగు చేసే వారికి రెండు బ్యాగులు అందించబడుతాయని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తనాలను సకాలంలో పొందగలరని రైతులు పచ్చిరొట్ట ఎరువు జీలుగు విత్తనాలను పొందేందుకు తమ పట్టాధార్ పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించి వారి నిర్ధారణ పొందిన అనంతరం విత్తనాలను పొందవచ్చని రైతులు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూమి సారవతాన్ని పెంచుకోవాలని రైతులకు సలహా ఇచ్చారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుంటి కుమారస్వామి,గడ్డం సమ్మయ్య, ఇల్లంద టెంపుల్ చైర్మన్ మైదం బుచ్చి మల్లు,సిపిఐ పార్టీ నాయకుడు యాదగిరి, యం.డీ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

---

# వ్యక్తిగత మరుగుదొడ్లపై నిర్లక్ష్యం

**విజయనగరం,నేటిధాత్రి:**

దేశవ్యాప్తంగా వ్యక్తిగత మరగుదొడ్ల నిర్మాణం కోసం ప్రచారం ఉధృతం చేసినా ఆశించన లక్ష్యాన్ని చేరుకోవడం లేదు. గ్రామసీమల్లోని 42 శాతం జనాభాకు నేటికీ మరుగుదొడ్లు కరవైన పరిస్థితిలో, కేంద్రంతో పాటు రాష్ట్రప్రభుత్వాలూ వాటి నిర్మాణ నిర్వహణల్ని ఓ సవాలుగా భావిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 46శాతం ప్రజలు మరుగుదొడ్లు ఉపయోగిస్తున్నారు. దీనికి తోడు పరిశుభ్రతకు సంబంధించిన పనులు తమకు సంబందించినవి కావన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రతా సాధనలో భాగంగా, శౌచాలయ వ్యవస్థపై ఎనలేని కేంద్రం శ్రద్ధ చూపుతోంది. బహిరంగ మలవిసర్జన రహిత ఊళ్లు, ఇంటింటా మరుగుదొడ్లు' ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలు చేపట్టి ఇప్పటికి ఏళ్లు గడిచాయి. గ్రామాలు బహిర్భూమి సమస్య నుంచి సంపూర్ణంగా బయట పడ్డాయని కేందప్రభుత్వ ఆధ్వర్యంలోని పారిశుద్ధ్య మంత్రిత్వశాఖ ఇదివరకే వెల్లడించింది. ఏపీలో ఇప్పటికే లక్షల నిర్మాణాలు పూర్తయ్యాయి. వాటి ఏర్పాటుతో పాటు వినియోగమూ ముఖ్యమంటూ వందల సంఖ్యలో సదస్సులు నిర్వహించారు. పాఠశాలల్లో మరుగదొడ్ల ఏర్పాటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలి ప్రాథమ్యంగా ప్రకటించింది. ఉమ్మడి భాగస్వామ్యమే స్వచ్ఛతను, శుభ్రతను సాకారం చేస్తుంది.అందుకు అనుగుణంగా అవసరమైతే కఠినచర్యలు తీసుకోవాలి. స్వచ్ఛతకు సంబంధించి ప్రజల్లో చైతన్యంతో పాటు కఠిన నిబంధనలు అమల్లోకి రావాలి. దీనిని తప్పనిసరి చేయడం ద్వారానే లక్ష్యం సాధించగలం. ప్రజల్లో నిర్లిప్తత తొలగాలి. పరిశుభ్రత పాటించకపోతే వ్యక్తిగతంగా తమకు, తద్వారా సమాజానికి చేటు జరగుతుందన్న విషయం ప్రచారం చేయాలి. ప్రజలను నిరంతర చైతన్యం చేయడం ద్వారానే సంపూర్ణ స్వచ్ఛత సాధించగలమని గుర్తించాలి.

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి

# 21వ వసంతపు తోరణం

## చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలంగాణ గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"21 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....








మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈవో నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈవో నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999


ప్రధాన ఆలయం వద్ద భక్తజనం


పుష్కర ఘాట్ వద్ద పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తజనం


భక్తుల వాహనాల కొరకు ఏర్పాటు చేసిన పార్కింగ్


పుష్కర ఘాట్ వద్ద మంచినీటి సరఫరా కేంద్రం


పుష్కర స్నానం ఆచరించిన డోర్నకల్ ఎమ్మెల్యే


మహా మండలిశ్వర్ నాసిక్ ఆచార్య శ్రీ శ్రీ సంవిధానంద సరస్వతి మహారాజ్


జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమం


హెలికాప్టర్ బుకింగ్ కౌంటర్


బ్యాటరీ ఆఫ్ టాప్స్ ద్వారా భక్తులకు మంచినీటి సరఫరా కేంద్రం


పుష్కర ఘాట్ వద్ద తాత్కాలిక మరుగుదొడ్లు


ఏరియల్ సర్వే తో కాళేశ్వరం చిత్రం


సరస్వతి ఘాట్ వద్ద భక్తులు చిన్నారుల సెల్ఫీ


స్టాల్స్ లో చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన హ్యాపీ రైడ్

# మినీ కుంభమేళ కు ఆగని భక్తజనం

- ♦రెండు రోజుల్లో మూడు లక్షల భక్తుల పుణ్యస్నానాలు.
- ♦ఐదు రోజు భారీగా పెరిగిన భక్తజనం.
- ♦మెంటల వాయినం,సైతిక లింగాల్ తో భక్తుల ప్రత్యేక పూజలు.
- ♦భక్తుల సౌకర్యాల ఏర్పాటు పర్యవేక్షణలో అధికారులు.
- ♦వీఐపీ ఘాట్ వద్ద ఎయిర్టెల్ టవర్ ఏర్పాటు.
- ♦4500 చార్జి తో భక్తుల వీక్షణ కొరకు హెలికాప్టర్ సదుపాయం.

మహదేవపూర్, నేటిధాత్రి:

త్రిలింగ క్షేత్రం సరస్వతి పుష్కరాల నాలుగవ రోజు చేరడంతో లక్షల్లో భక్తుల సంఖ్య పుష్కర స్నానాన్ని ఆచరించడం జరుగుతుంది. ప్రత్యేకంగా ఐదవ రోజు మీద దక్షిణామూర్తి మహా అమృత ముత్యాంజయ హోమము కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పుణ్య స్థానాలు ఆచరించిన వేలాది భక్తులు తీర్థ ప్రసాదాలను అందుకొని ముక్తేశ్వరుని ఆశీర్వాదాలు పొందారు. సరస్వతి పుష్కరాలు ఒక మినీ కుంభమేళాల ప్రారంభం రోజు నుండి కనబడుతున్న క్రమంలో, రెండు రోజులపాటు సెలవు దినాలు కావడం వాతావరణంలో సాధారణ మార్పు రావడంతో, శని ఆదివారాల్లో భక్తజనం మూడు లక్షల వరకు చేరుకుంది. సోమవారం నాటికి కూడా భక్తజనం మరింత పెరగడంతో, స్వామి వారి ప్రధాన ఆలయం సరస్వతి ఆలయం తో పాటు పుష్కర ఘాట్లు భక్తులతో కిటకిటలాడాయి.పవిత్ర గోదావరి సరస్వతి నది వద్ద ఏర్పాటుచేసిన పుష్కర ఘాట్ ల వద్ద భక్తులతో తిక్కిరిసిపోయింది. కాలేశ్వరానికి వచ్చే రహదారులంతా, వాహనాలతో గంటల తరబడి నిలిచిపోవడం జరిగింది, పుష్కరాల ప్రత్యేక అధికారిగా ఉన్నటువంటి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ అనుక్షణం పుష్కరాల వచ్చే భక్తులకు, అసౌకర్యాలు ఇబ్బందులు కలగకుండా, ద్విచక్ర వాహనాల సహాయంతో పర్యవేక్షిస్తూ భక్తులకు సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. రాబోయే రోజుల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కూడా ముందస్తు చర్యలు తీసుకోవడంతోపాటు, కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ఎస్పీ కార్గే, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

## మెంటల వాయినం,సైతిక లింగాల్ తో భక్తుల ప్రత్యేక పూజలు.

సరస్వతి పుష్కర సందర్భంగా భక్తులు పుష్కరుని సందర్శించే వేళ, ప్రత్యేకంగా ముత్తయిదులు మోంటెల వాయినం, సుభాషిణి లకు సాంప్రదాయ అబద్ధమైన ఆచారంతో వాయినాలు ఇస్తూ దీర్ఘ సుబంగళీగా ఉండేలా దీవెనలు అందించుకోవడం లాంటి సాంప్రదాయ కార్యక్రమాలను ముత్తయిదులు కొనసాగించడం జరుగుతుంది. అలాగే సరస్వతి అంతర్వాహిని నది పుష్కరునికి భక్తులు త్రివేణి సంగమం తీరాన పుణ్య స్నానాల ఒడిలో జంగమయ్యను ఆరాధిస్తూ, సైకతి లింగా లు తయారు చేసుకున్న భక్తులు శివనామ సమర్పణ తో భక్తిని చాటుకోవడం, నది తీరంలో పవిత్ర స్థానాల ఆచరించిన తర్వాత సైదిక లింగాలను తయారుచేసి శివుని ప్రత్యేక పూజ ఆనవాయితీని పాటిస్తూ, త్రివేణి సంగమాన్ని పూజించి దీపారాధన చేయడం, గంగమ్మకు మొక్కులు చెల్లించుకుని సరస్వతి బూత్ వద్ద సరస్వతి మాతను ముక్తీశ్వర స్వామి అనుబంధ దేవి సరస్వతి మాత, ఆలయాలను దర్శించుకోవడం జరుగుతుంది.

## 4500 చార్జి తో భక్తుల వీక్షణ కొరకు హెలికాప్టర్ సదుపాయం.

మినీ కుంభమేళ శ్రీ సరస్వతి మాత పుష్కరాలకు వచ్చిన భక్తులకు, కాళేశ్వర అందాలను వీక్షించుటకు, హెలికాప్టర్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, జాయ్ రైట్ పేరుతో భక్తుల కొరకు 4500 రూపాల చొప్పున బుకింగ్ కౌంటర్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీలు జాయ్ రైడ్ హెలికాప్టర్ సహాయంతో పుష్కరాల పర్యవేక్షణ ఏరియల్ సర్వేను చేపట్టడం జరుగుతుంది. భక్తులు విని కుంభమేళ అందాలను వీక్షించుటకు వీఐపీ పుష్కర ఘాట్ వద్ద జాయ్ రైట్ ఎయిర్ టికెట్ బుకింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

## వీఐపీ ఘాట్ వద్ద ఎయిర్టెల్ టవర్ ఏర్పాటు. డిపిఓ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమం.

పుష్కరాలకు వచ్చే భక్తులకు గత నాలుగు రోజుల నుండి నెట్వర్క్ సమస్య ప్రధాన కారణంగా మారడంతో, ప్రధాన సమాచారం సాంకేతిక ప్రసారాల వ్యవహారంలో ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. భక్తుల నెట్వర్క్ సమస్యను పరిష్కరించే దిశగా విఐపి పుష్కర ఘాట్ వద్ద ప్రత్యేక సెల్ టవర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య ఆధ్వర్యంలో, విఐపి పుష్కర ఘాట్ తో పాటు గోదావరి పుష్కర ఘాట్ ల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం సరస్వతి పుష్కరాలు గత ఐదు రోజుల నుండి విని కుంభమేళంగా భక్తుల తాకడితో కళకళలాడుతూ ప్రశాంతంగా పుష్కరాలు కొనసాగడం జరుగుతుంది.

# ఎన్నికలకు ముందే గ్రామాలు బలపడాలి !

డెస్క్ ,నేటిధాత్రి:
స్థానిక ఎన్నికలు ఇదిగో అదిగో అంటూ కాలం గడిపేస్తున్నారు. ఇప్పటికైతే ఎప్పుడు ఎన్నికలు జరుపు తారన్న గ్యారెంటీ లేదు. తమకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయా లేదా అన్న ధోరణిలో తెలుగు వల్లభులు లెక్కలు వేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థితుల కోసం చూస్తున్నారు. ఈ క్రమంలో వివిధ కార్యక్రమాలతో ప్రజల్లో మంచి మెప్పు పొందేలా కార్యక్రమాలు చేస్తున్నారు. అయితే ఎవరు అధికారంలోకి వచ్చినా స్థానిక సంస్థలను బలోపేతం చేసి, గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించడం లేదు. గ్రామస్థాయిలో కూడా పెత్తనం తమ చేతుల్లో ఉండేలా చూస్తున్నారు. వారు విధించే పన్నులను, పనులను వీరే చేస్తున్నారు. దీంతో గ్రామాలు ఆర్థికంగా బలపడడం లేదు. పెత్తనం తమ గుప్పిట్లో పెట్టుకుని సర్పంచ్‌లను దమ్మీలుగా గామర్చారు. గత జగన్ ప్రభుత్వం ఏపిలో సర్పంచ్‌లకు సమాంతరంగా వలంటీర్ల వ్యవస్థను ప్రవేశ పెట్టారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలను పెట్టారు. ఇప్పుడు తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తామంటున్నారు. రాజీవ్ గాంధీ స్థానిక ప్రభుత్వాల బలోపేతం కోసం తీసుకుని వచ్చిన రాజ్యాంగ సవరణలను తుంగలో తొక్కుతున్నారు.
గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాలకురచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయి లో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగడం లేదు. కేంద్రం నేరుగా నిధులు ఇవ్వడం ద్వారా గ్రామాలను బలోపేతం చేయాలని కేంద్రం ఆలోచన చేసినా అందుకు పాలకులు సిద్దంగా లేరు. వివిధ పథకాలతో చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకోవడం లేదు. గ్రామాలు చేయాల్సిన నిర్ణయాలను సచివాల స్థాయిలో తీసుకుంటున్నారు. ఎన్నికైన సర్పంచ్‌లను దమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించకుండా..వారిని పనిచేయనీయ కుండా పెత్తనం చెలాయిస్తున్న తీరు వల్ల గ్రామాల సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్దకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ద తక్కువనే చెప్పాలి. ఇప్పటికీ ఆరుబయట మల విసర్జన అన్నది అలవాటుగా కొనసాగుతోంది. నిత్యం టీవీల్లో పత్రికల్లో ప్రకటనల ద్వారా ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. వ్యక్తిగత మరుగుదొడ్ల కు 12వేల ఆర్థిక సాయం అందిస్తున్నా గ్రామాల్లో ప్రజలు వెంటనే మరుగదొడ్లు నిర్మించు కునేందుకు ముందుకు రావడం లేదు. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామాలను యూనిట్‌గా చేసి సర్పంచ్‌లకు బాధ్యత అప్పగించి ఉంటే ఇది వందశాతం సక్సెస్ అయ్యి




ఉండేది. కానీ గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్ లను బాధ్యులను చేయక పోవడం వల్ల కార్యక్రమాలు విజయవంతం కావడం లేదు. గ్రామస్థాయిలో పని ఏదైనా సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా అమలు చేయాల్సి ఉంది. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. దీంతో వ్యవస్థ బలోపేతం అవుతుంది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురుగుకాల్వల్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసేవారు లేనందున దుర్వాసన వెదజల్లు తుండటంతో పల్లె ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రహదారుల్లోనే మురుగు నీరు ప్రవహిస్తుండటం దోమల బెడద తీవ్రం కావడంతో రోగాల బారిన పడుతున్నారు. అనేక అంటురోగాలు ప్రబలుతున్నాయి. మలేరియా, డెంగ్యూ విజృంభిస్తోంది. సర్పంచ్‌లు ఉన్నా లేకున్నా ఈ పనులను పెద్దగా పట్టించుకోవడంలేదు. ఇలాంటి సమస్యలనే ఇప్పుడు అధ్యయనం చేయాలి. గ్రామాలను బలోపేతం చేయాలి. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను,పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.సర్పంచ్‌లకు పూర్తిస్థాయి అధకారాలను దఖలు పరచాలి. నిధులు సకాలంలో విడుదల చేయాలి. అప్పుడే గ్రామాలు బలపడతాయి. ఎన్నికలకు ముందే ఈ పనులు పూర్తి చేసేలా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలి.

# పంచాయితీలను ఆర్థికంగా ఆదుకోవాలి

➤సర్పంచ్‌ల బాధ్యతలను పెంచాలి ➤గ్రామస్థాయిలో ఉపాధి పనులను జోడించాలి

హైదరాబాద్,నేటిధాత్రి:
పంచాయితీరాజ్ చట్టాన్ని బలోపేతం చేసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కులవృత్తులను,గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొదిస్తే తప్ప మార్పు కానరాదని పలువురు ప్రముఖులు చెబుతున్నారు. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని అంటున్నారు. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. పల్లెల్లో ఏ పనులు చేయాలో సిఎం స్థాయిలో అధికారుల పర్యవేక్షణలోనే సాగుతోంది. గ్రామాల్లో సర్పంచ్‌ల బాధ్యత నామమాత్రంగా ఉంటోంది. వారికి బాధ్యత అప్పగిస్తే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి
స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించిన ప్రభుత్వం నిధుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో పన్నులు ఇతరత్రా రూపంలో వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగితే తప్ప నిధులు సమకూరవు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామిలో పారిశుధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. ఎన్నికలకు ముందే ఇవన్నీ నిర్ధారించాలి. తెలుగు రాష్ట్రాల సిఎంలు ఇందుకు పూనుకోవాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి. గ్రామాల నిధులు గ్రామాలకే చెందేలా చేయాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించేలా చేస్తే నిధుల దుర్వినియోగం తప్పుతుంది. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేస్తే పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థిక భారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. ఈక్రమంలో అధికారులు పారిశుధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవాల్సిన అసవరం ఉంది. ఇలాచేస్తే కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏ పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి ఊరట కలుగనుంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుధ్య పనులు చూపించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని పలువురు రాజకీయ నేతలు కూడా అంగీకరిస్తున్నారు. దీనివల్ల పల్లెలు పరిశుభ్రంగా మారతాయి. పంచాయతీలకు ఆర్థికభారం తప్పుతుంది.గ్రామ పంచాయతీల్లో ఇదివరకే డంపింగ్ యార్డుల నిర్మాణ పనులను ఉపాధి కూలీలతో చేపడుతున్నారు. పంచాయతీ పారిశుధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు. అలాగే చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనులతో ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించవచ్చని
అధికారులు పేర్కొంటున్నారు.

## ఎస్టిపిపి కార్మికులకు వైద్య పరీక్షలు



జైపూర్,నేటిధాత్రి:
జైపూర్ ఎస్టిపిపి లోని పరిపాలన భవనంలో అంతర్జాతీయ హైపర్ టెన్షన్ డే ను పురస్కరించుకొని సింగరేణి ఉద్యోగులకు, కాంట్రాక్టు కార్మికులకు బిపి,బిఎంఐ వంటి వైద్య పరీక్షలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈడి ఎస్టిపిపి సిహెచ్ చిరంజీవి,జిఎం(ఈ అండ్ ఎం)కె.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా బిపి చెక్ అప్ చేయించుకోవలన్నారు. సాధారణ స్థాయి కంటే ఎక్కువ ఉన్నట్లయితే ఆ వ్యక్తులు ఉప్పు తగ్గించడం,నడక, వ్యాయామం చేయడం,జంక్ ఫుడ్ తగ్గించడం వల్ల ఆరోగ్య సమస్యలు నియంత్రించవచ్చని అన్నారు.
అలాగే జిఎం(ఈ అండ్ ఎం) కె.శ్రీనివాసులు మాట్లాడుతూ మన శరీరంలో వచ్చే మార్పులని ఎప్పటికప్పుడు గమనించుకోవలన్నారు. ఏదైనా మార్పు కనిపిస్తే వెంటనే డాక్టర్ సంప్రదించి మొదటి దశలోనే వ్యాధిని గుర్తిస్తే నయం చేయవచ్చన్నారు. ఈ రోజుల్లో వైద్య రంగంలో ఏంతో సాంకేతికత అందుబాటులో ఉందన్నారు. క్రమం తప్పకుండా యోగా, వ్యాయామం చేయాలన్నారు. ఈడి ఎస్టిపిపి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ మన సంస్థ ఉద్యోగుల ఆరోగ్యం కోసం చేపడుతున్న ఇటువంటి కార్యక్రమంలో అందరూ పాల్గోనాలన్నారు. ప్రతిరోజు మన ఆరోగ్యం కోసం కనీసం అరగంట వ్యాయామం చేయాలన్నారు. బిపి పేషంట్లు ధూమపానాన్ని, మద్యపానాన్ని మానివేస్తే బిపి కంట్రోల్ లో ఉంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(ఫైనాన్సు)మురళీధర్, ఏజీఎం (ఈ అండ్ ఎం) మదన్మోహన్, డిజీఎం (సోలార్)ఎస్. శ్రీనివాస్, డీజీఎం (సివిల్)అజాజుల్లా ఖాన్,డిజీఎం పర్సనల్ అజ్మీరా తుకారాం,800 మెగావాటు కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ఎం.వి. వేణుగోపాలరావు ఇతర అధికారులు,ఎస్టిపిపి ఉద్యోగులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతికి బీఆర్ఎస్ ప్రత్యేక కృషి

### మాజీ మంత్రి ఎర్రబెల్లి వెల్లడి



జనగామ,నేటిధాత్రి:
పల్లె పట్టణ ప్రగతి కార్యాక్రమాలను ఉమ్మడి వరంగల్ జిల్లాలో పటిష్టంగా నిర్వహించామని, కానీ ప్రస్తుం గ్ఆమాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక కార్యక్రమాలు విజయం సాధించాయి. గ్రామాలను పచ్చగా,పరిశుభ్రంగా నిలిపేందుకు అధికారులు కృషి చేసారు. ప్రజాప్రతినిధులు, అధికారుల ఆశయానికి అడుగులు పడ్డాయి. సమీక్షలు, సమావేశాలు నిర్వహించి సర్పంచ్‌లను పురమాయించడంతో గ్రామాల అభివృద్ధిపై ప్రజలు దృష్టి సారించారు. గ్రామంలో గ్రామ పారిశుధ్య కమిటీని ఏర్పాటు చేశాం. అందులో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు సభ్యులుగా ఉండేలా చర్యలు తీసుకున్నాం. ఎన్నికల హామిలో లేని అనేక సంక్షేమ పథకాలు, అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎర్రబెల్లి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం విస్మరించిందని, 24గంటల ఉచిత విద్యుత్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఎర్రబెల్లి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సమైక్య రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రైతుల కళ్లలో వెలుగులు చూడాలన్న లక్ష్యంతో కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడితే కరంటు కష్టాలు ఏర్పడుతాయన్న ఆంధ్ర పాలకుల విమర్శలకు దీటుగా 24గంటల ఉచిత కరంటు ఇచ్చి చూపారని అన్నారు. రైతాంగానికి కరంటు సమస్య తలెత్తకుండా ఎక్కడికక్కడ సబ్‌స్టేషన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.


## ధాన్యంకొనుగోల్లలో వేగం పెంచాలి

### -నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.




●జిల్లా కలెక్టర్ తో కలసి అధికారులు, రైస్ మిల్లర్లతో నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలుపై ఎమ్మెల్యే సమీక్ష.

నర్సంపేట,నేటిధాత్రి:
అకాల వర్షాలు,గాలిబేవత్సానికి రైతులు నష్ట పోకుండా ధాన్యం కొనుగోలుల పట్ల వేగంపెంచాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.సోమవారం నర్సంపేట రైతు వేదికలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలసి అధికారులు, రైస్ మిల్లర్లతో నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రబి కాలంలో నియోజకవర్గంలోని 6 మండలాల్లో అధిక వరి దిగుబడి వచ్చిందని, ఇప్పటివరకు 40 శాతం ధాన్యం కొనుగోలు చేసారని అన్నారు. క్షేత్ర స్థాయిలో మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి అధికారులు ధాన్యం నిలువ వివరాలు సేకరించి ,దాని ప్రకారం ప్రణాళికాబద్ధంగా లారీలను, హమాలీలను ఏర్పాటు చేసుకొని వేగవంతంగా మిల్లులకు తరలించాలని సూచించారు.రైస్ మిల్లర్లకు సామర్థ్యాన్ని బట్టి వెంటనే కేటాయింపులు చేయాలని అధికారులను ఆదేశించారు.
కొంత మంది మిల్లర్లు కావాలని తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ట్రక్ షీట్ ప్రకారవే తీసుకోవాలని కోతలు విధిస్తే ఉపేక్షించేది లేదన్నారు. 1638 రకం ధాన్యం ను గ్రేడ్ ఏ క్రింద పరిగణించి వాటిని తిరస్కరించకుండ తీసుకోవాలని తెలిపారు.ఎక్కువ నూకలు వస్తున్నాయని బోయిల్డ్ రైస్ క్రింద తీసుకోనుటకు అనుమతించాలని మిల్లర్లు ఎమ్మెల్యే కు తెలుపగా, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకొంటామని ఎమ్మెల్యే అన్నారు. రైతులు పండించిన ప్రతీ గింజ ను ప్రభుత్వం కొనేందుకు సిద్ధంగా ఉందని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు.జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో 1.07 మెట్రిక్ టన్నుల అంచనా ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 31.54 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామన్నారు. , ఇంకను 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓపిఎంఎస్ నమోదు వెంటనే చేయాలని,తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లులకు పంపించాలని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలను వెంటనే ఖాళీ చేసే ప్రయత్నం చేయాలన్నారు.
ఎట్టి పరిస్థితుల్లో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకూడదని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే నిర్దేశిత మిల్లులకు తరలించాలని తెలిపారు.అవసరమగు లారీలు సమకూర్చాలని జిల్లా రవాణా అధికారిను కలెక్టర్ ఆదేశించారు.




హమాలీల కొరత తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లుల వద్ద సకాలంలో అన్‌లోడింగ్ చేసుకునేలా పర్యవేక్షించాలన్నారు. తగినంత టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సమీక్ష లో ఆదనవు కలెక్టర్ సంధ్యా రాణి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ,ఆర్డీఓ ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపరితల ఆవర్తన ప్రభావం

### తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు

హైదరాబాద్,నేటిధాత్రి:
మరో నాలుగు రోజులపాటు తెలంగాణలో వర్షాలు కురియనున్నాయి. బంగాళా ఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా తేలిక పాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటి పూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల



మేర తగ్గే అవకాశముంది. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతం లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. మరోవైపు అంచనా వేసిన సమయానికంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది.

## కాళేశ్వరంలో కొనసాగుతున్న పుష్కరాలు

### పుణ్యస్నానాల కోసం తరలి వస్తున్న భక్తులు



కాళేశ్వరం,నేటిధాత్రి:
కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కరాలు కొనసాగుతున్నాయి. ఐదోరోజు సోమవారం కూడా భక్తులు పుణ్యస్నానాలకు తరలి వచ్చారు. సోమవారం కావడంతో కాళేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగో రోజైన ఆదివారం సెలవు కావడంతో భారీగా భక్తులు తరలివచ్చారు. త్రివేణి సంగమ పుష్కరిణి ఐదురోజులుగా జనంతో సందడిగా మారింది. తెలంగాణతో పాటు- ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు పరవశించారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామివార్లను దర్శించుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. మహిళలు సరస్వతి తీరం వెంట సైకత లింగాలు ఏర్పాటు- చేసి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. చీర, సారె సమర్పించి నదిలో దీపాలు వదిలారు. ముత్తయిదువులకు వాయినాలిచ్చి ఆశీర్వచనాలు పొందారు. సాయంత్రం సమయంలో నదీతీరాన సరస్వతి విగ్రహం ముందు నిర్వహించిన మహాహారతి క్రతువును చూసి భక్తులు పరవశించిపోయారు. ఆదివారం పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతి మహాస్వామి పుష్కరస్నానం చేసి ఆలయ దర్శనం చేసుకున్నారు. పుష్కర స్నానాలు చేసిన భక్తులు శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామి సన్నిధానానికి చేరుకున్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999



నిష్పాక్షిక వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
తెలుగు వార్త పత్రిక
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 20-05-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 47 రూ॥ 6.00


# మందమతులు....మతిలేని కుసంస్కారులు!

## మన మహిళలను గౌరవించలేని దౌర్భాగ్యులు!







చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888




## బీసీ.మహిళా మంత్రి సురేఖ అంటే అంత చిన్న చూపా!

- మంత్రి కొండా సురేఖ పై ట్రోల్ ను కాంగ్రెస్ నాయకులు ఖండించరా!
- ఆమెకు అండగా నిలవరా?
- మంత్రి కొండా సురేఖ కు ఇంగ్లీష్ రాకపోతే తప్పా!


- గతంలో బొడిగె శోభ విషయంలో కేసీఆర్ బుద్ధి హీనులను చెడుగుడు ఆడుకోలేదా?
- మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని గౌరవం కేసీఆర్ కాపాడలేదా!

- అందరికీ ఇంగ్లీష్ రావాలని రూల్ వుందా?
- తెలంగాణలో తెలుగు తెలిస్తే చాలు!
- తెలుగులో మాట్లాడడం వస్తే చాలు.

- ప్రజా సేవ చేసే వారికి ఇంగ్లీష్‌తో పని లేదు
- ప్రజా సమస్యలు తెలిస్తే చాలు
- ప్రజలకు మేలైన, మెరుగైన సేవలందిస్తే చాలు

హైదరాబాద్,నేటిధాత్రి:

విమర్శకు వివాదానికి తేడా వుంటుంది. ప్రతి విషయాన్ని విమర్శించొచ్చు. కాని ప్రతి విషయాన్ని వివాదం చేయొద్దు. కాని సోషల్ మీడియా యుగంలో ఏది నిజమో! ఏది అబద్దమో!! తెలుసుకోకుండానే అన్ని విషయాల మీద వివాదాలు ముసురుకుంటున్నాయి. ఎవరు ఏం మాట్లాడినా తప్పులు తీస్తున్నారు. తప్పులు దొర్లితే ఎవరైనా, ఏద్కెనా మాట్లాడొచ్చు. కాని రంధ్రాన్వేషణ చేయాల్సిన అవసరం లేకుండానే సోషల్ మీడియా మూలంగా వివాదాలు ఉద్భృతమౌతున్నాయి. ఒక రకంగా నాయకులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. నాయకులు ఎంత చిత్తశుద్దితో మాట్లాడినా పెడర్థాలు తీసున్నారు. వివాదాలకు కేంద్రం చేస్తున్నారు. అదే ఇప్పుడు ఇబ్బందికరమైనపోయింది. ప్రజలు కూడా ఏది నిజం? ఏది అబద్దం అని తెలుసుకునే ఆలోచన చేయడం లేదు. అబద్దం అంత అందగా అల్లుతున్నారు. తాజాగా మంత్రి కొండా సురేఖ చేసిన ఓ వ్యాఖ్యలో పరమార్ధం పక్కన పడేశారు. ఆమె గొప్పదనం మరుగున పడేశారు. సమాజం కోసం ఆమె చెప్పిన మాటలను వక్రీకరించారు. గతంలో పనులు విషయంలో జరిగిన వాటిని ఆమె ఉటంకించారు. కాని ప్రజా ప్రభుత్వంలో అలాంటివి లేవని, నిజాయితీ వుందని ఆమె మాటల్లోని అంతరార్ధం. కాని ఆమె మాటలను పూర్తిగా వక్రీకరించారు. మంత్రులు తప్పులు చేస్తున్నారన్న భావన వచ్చేలా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. అది తప్పని వారికి కూడా తెలుసు. కాని ప్రజలు అబద్దాలను వెంటనే నమ్మేస్తారు. అది అబద్ధమని తెలిసే లోపు కొంత డ్యామేజీ జరిగిపోతూనే వుంటుంది. ముఖ్యంగా మంత్రి కొండా సురేఖ విషయంలో పనిగట్టుకొని ఆమె రాజకీయ ప్రత్యర్ధులు, వ్యతిరేకులు ఇలాంటివి లేనిపోనివి సృష్టిస్తున్నారు. ఆమె రాజకీయ జీవితాన్ని పలుచన చేయాలని చూస్తున్నారు. కాని ఆమె రాజకీయ అనుభవం ఎంతో ఉన్నతమైంది. గొప్పది కూడా...మా అనుకునే వారిని ఎంత గా కడుపులో పెట్టుకొని కొన్ని వేల మందిని చూసుకున్నారు. కొండా దంపలులు ఎంతో మందికి రాజకీయ భవిష్యత్తునిచ్చారు. ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారు. వారి జీవితంలో పోరాటమే తప్ప, ఆరాటం ఎక్కడా కనిపించదు. అలాంటి కొండా కుటుంబం మీద ఇటీవల పనిగట్టుకొని కొంత మంది సాగిస్తున్న అసత్య ప్రచారం వల్ల వారికి వచ్చే నష్టమేమీ లేదు. కాని ప్రజల్లో కొండా దంపతులను పలుచన చేసి శునకానందం పొందాలని చూస్తున్నారు. ఇక ఇటీవల జరిగిన ప్రపంచ సుందరి పోటీలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖకు ఇంగ్లీషు రాదంటూ రాద్దాంతం చేశారు. కాని దేశబాషలందు తెలుగు లెస్స అని చెప్పిన మంత్రి కొండా సురేఖ మాటలను బుద్దిమాంద్యం కలిగిన కొన్ని మీడియా సంస్థలు హేళన చేశారు. తెలంగాణలో వున్న వారికి తెలుసు వస్తే చాలు. ఇంగ్లీషు రావాల్సిన అసవరం లేదు. కొండా సురేఖ అదికారి కాదు. ఆమె పాలకురాలు. ప్రజా ప్రతినిధి. ప్రజా సేవలో వున్న నాయకురాలు. అలాంటి మంత్రికి ఇంగ్లీష్ రాదంటూ కొన్ని మీడియా సంస్థలు పనిగట్టుకొని పనికి రాని ప్రచారం చేశాయి. కొండా సురేఖ ఉన్నత విద్యావంతురాలు. మన దేశంలో ఎంత ఉన్నత విద్యావంతుల్కెనా సరే చాలా మందికి ఇంగ్లీష్‌ను స్పష్టంగా మాట్లాడడం ఇప్పటికీ రాదు. ఇంగ్లీష్ అనేది ఒక బాష. ఐఏఎస్‌లు చదువుకున్న వారు కూడా ఇంటర్వూలలో తమ ప్రాంతీయ భాషల్లోనే పరీక్షలు రాస్తారు. ఇంటర్వ్యూలు కూడా పూర్తిచేస్తారు. తర్వాత ఇంగ్లీష్ భాషను నేర్చుకుంటారు. ఆ మాత్రం తెలియని అజ్ఞానులంతా మీడియాలో చేరుతున్నారు. మంత్రి కొండా సురేఖను ట్రోల్ చేస్తున్న మీడియా సంస్థల అధినేతలు, అందులో పనిచేసే జర్నలిస్టులెవరికీ ఇంగ్లీష్ పరిజ్ఞానం వుండదు. ఎవరికీ సరైన ఇంగ్లీష్ రాదు. కేవలం మీడియా వుందన్న అహంతో పెద్ద మీడియా సంస్థలు కూడా తప్పుడు వార్తలు సృష్టించడం గొప్ప అనుకుంటున్నారు. ప్రపంచంలో ఇంగ్లీష్ ఒక్కటే అందరూ అనుకరించరు. అనుసరించరు. అనేక దేశాలు తమ మాతృబాషనే గుర్తిస్తారు. చ్కెనా లాంటి దేశంలో ఇంగ్లీష్‌ను ఎవరూ వాడరు. వారి ఇంటర్నెట్ సౌకర్యం కూడా చ్కెనీస్‌లోనే వుంటుంది. స్పెయిన్‌లో స్పానిష్‌నే వాడతారు. మనం ఇంగ్లీష్ అనుకొని మోసపోతున్న అనేక పదాలు, లాటిన్ బాషకు సంబందించినవి. ప్రపచంలోని ఏ దేశానికి ఆ దేశానికి సంబందించిన బాషలే అదికార బాషలు. మనదేశంలోనే సుమారు కొన్ని వందల బాషలున్నాయి. మన పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో తమిళ్ తప్ప మరో బాష వారు మాట్లాడరు. తమిళనాడుకు చెందిన ఎంపిలు పార్లమెంటులో కూడా తమిళ్‌లోనే ప్రశ్నిస్తారు. ముఖ్యమంత్రి, మంత్రులు కూడా తమిళంలోనే వారు మాట్లాడతారు. జాతీయ అంతర్జాతీయ వేదికలమీద కూడా వారి మాతృబాషలోనే మాట్లాడతారు. ఈ మాత్రం పరిజ్ఞానం లేని కొన్ని మీడియా సంస్ధలు మంత్రి కొండా సురేఖపై లేనిపోని వివాదాలు సృష్టించాలనుకోవడం వారి వెలం వెర్రి తనానికి పరాకాష్ట అని చప్పాలి. నిజం చెప్పాలంటే వార్తలు ప్రసారం చేసిన, చర్చలు ఏర్పాటు చేసిన మీడియా సంస్దలు మంత్రి కొండా సురేఖకు బే షరతుగా క్షమాపణ చెప్పాలి. గతంలో ఇదే మీడియా బిఆర్‌ఎస్ హాయాంలో ఎమ్మెల్యేలపై లేనిపోని చులకన వ్యాఖ్యలు చేసినప్పుడు కేసీఆర్ ఎంతో బలంగా వారికి మద్దతు పలికారు. ఎమ్మెల్యేలకు అండగా నిలిచారు. తప్పుడు వార్తలు ప్రసారం చేసిన మీడియాను తెలంగాణలో బ్యాన్ చేశారు. తెలంగాణ ప్రజా ప్రతినిదులపై లేనిపోని వార్తలు రాసి, రాద్దాంతాలు సృష్టిస్తే బాగుండదని హెచ్చరించారు. రెండు ప్రధాన మీడియా సంస్దలను తెలంగాణలో ప్రసారాలు నిలిపివేశారు. ఆ సమయంలో బొడిగేశోభ శాసనసభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో కాస్త తడబడ్డారు. ఒకానొక సమయంలో మాజీ మంత్రి జగదీశ్వరరెడ్డి అసెంబ్లీలో తెలంగాణలో నిత్యం వాడుకునే ఒక మాటను అనడాన్ని తప్పు పడితే కేసీఆర్ వివరణ ఇచ్చారు. తెలంగాణలో వ్యవహారిక బాషలోని పదాన్ని జగదీశ్వరరెడ్డి అనడం పెద్ద పొరపాటు కాదని సమర్ధించారు. కాని రెండు రోజులుగా మంత్రికొండా సురేఖపై మీడియాలో వస్తున్న వార్తలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎందుకు స్పందించడం లేదు. ఆమెకు ఎందుకు అండగా నిలవడం లేదు. మీడియాను ఎందుకు హెచ్చరించడం లేదు. తప్పుడు కథనాలు వేయొద్దని ఎందుకు సూచించడం లేదు. ఆమెకు సపోర్టు చేయడానికి కూడా కాంగ్రెస్ నాయకులకు మనసు రావడం లేదా? ఆ మధ్య మరో మహిళా మంత్రి సీతక్కకు కూడా ఇదే విధంగా నిండు అసెంబ్లీలో అవమానం జరిగింది. అప్పుడు కూడా ఏనాయకుడు స్పందించలేదు. ఒక్క నేటి దాత్రి మాత్రమే ఆ రోజు అందరికన్నా ముందుగా స్పందించింది. ఏంఐఎంకు చెందిన ఎమ్మెల్యే మంత్రి సీతక్కకు హిందీ రాదంటూ చేసిన వ్యాఖ్యలపై నేటిదాత్రి అక్షర సమరం సాగించింది. మంత్రి సీతక్కకు ఎంఐఎం. క్షమాపణ చెప్పేదాకా పోరాటం చేసింది. ఇప్పుడు మీడియాలోని ఓ వర్గం మంత్రి కొండా సురేఖకు ఇంగ్లీష్ రాదంటూ లేనిపోని రాద్దాంతం చేస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో ఎంత మంది ముఖ్యమంత్రులకు ఇంగ్లీష్ వచ్చింది? తెలంగాణకు చెందిన చెన్నారెడ్డికి తప్పకి ఏ ముఖ్యమంత్రికి పెద్దగా ఇంగ్లీష్ పరిజ్ఞానం లేదు. ముఖ్యమంత్రిగా పనిచేసిన టి. అంజయ్య ఎంతో గొప్ప ముఖ్యమంత్రిగా పేరు పొందారు. కార్మిక పక్ష పాతిగా కీర్తిని పొందారు. అలాంటిది మంత్రి కొండా సురేఖకు ఇంగ్లీష్ రాకపోవడం ఏదో నేరమైనట్లు, వెకలి వార్తలు రాస్తున్నారు. ఇలాంటి వార్తలు మీడియా సమాజానికే తలవంపులుతెస్తాయి. ఇక మంత్రి కొండాసురేఖ అనని మాటలను కూడా తీసుకొచ్చి ప్రసారం చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తున్నారు. ప్రభుత్వ పెద్దలు కూడా ఏం చేస్తున్నారు. మీడియాకు ఇంత విచ్చలవిడితనం మంచిది కాదు. మంత్రి కొండా సురేఖ మాట్లాడిన మాటల్లో మంచిని వెతికే ఓపిక లేని వాళ్లు అబద్దాలు సృష్టించారు. పారిశ్రామిక వేత్తలను కూడా ప్రజా సేవ చేయమని మంత్రి చెప్పారు. ప్రజలకు ఉపయోపగపడే మంచి పనులు చేయాలని కోరారు. అప్పుడు తాము ఎంతో సంతోషిస్తామని గొప్ప మాట చెప్పారు. కాని ఆ మంచిని వదిలేసి, కమీషన్ గురించి వార్తలు రాసి మంత్రిని తక్కువ చేయాలనుకుంటే కుదరదు. మీడియాలో వచ్చే ప్రతి వార్తకు స్పందించాల్సి వస్తే రాజకీయాల్లో ఒక్క నాయకడు కూడా మిగలరు. ఏ ఒక్కరు రాజకీయాలు చేయలేరు. ప్రజా సేవకు ఎవరూ ముందుకు రాదు. మీడియా అంటే ప్రజాసేవ కాదు. ప్రజాసేవ చేసేవారికి ప్రజల కష్టాలు తెలియజేసే వారధిగా వుండాలి. ప్రజల మేలుకోసం పనిచేయాలి. అంతే తప్ప ప్రజా సేవ చేసేవారిపై లేనిపోని వార్తలు రాస్తూ పోతే, ప్రజలకు మీడియానే తీరని అన్యాయం చేసినట్లౌవుంది.




## మీడియాలో సోకాల్డ్ సీనియర్లలో ఎంత మందికి ఇంగ్లీష్ వచ్చు!




- అక్షర దోషాలు లేకుండా తెలుగు కూడా రాయలేని వాళ్లే ఎక్కువ!
- పెద్ద మీడియా వీడియోలకు థంభ్ నెయిల్స్‌లో అన్నీ తప్పులే!
- అక్షరం ముక్క రాని వాళ్లు కూడా మీడియా పెద్దలు కావడం లేదా!
- మీడియాలో మిడిమిడి జ్ఞానం వున్న వాళ్లు మంత్రి సురేఖను విమర్శిస్తారా!
- మీడియాలో వున్నంత మాత్రాన అందరూ మేధావులు కాదు.